తెలంగాణ రైతాంగాన్ని కావాలనే

## ఇబ్బందులకు గురి చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత బీజేపీ పాపమే.. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ




2వ పేజీలో...




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 19, ఆగష్టు 2025 | 16 పేజీలు








కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: రెండేళ్లకి ఒకసారి ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు,సిబ్బందికి ఒకచోట నుంచి మరోచోటికి బదిలీ సర్వసాధారణం... అయితే అత్యంత కీలకమైన విధులు నిర్వహించే రెవెన్యూ శాఖలో వెనువెంటనే బదిలీలు జిల్లా అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది... ఈ.అంశంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...

# బదిలీల అంతర్యమేమిటి

2 లో..

మితిమీరిన ప్రజాప్రతినిధుల జోక్యం

ఐదు నెలల్లో ఐదు సార్లు బదిలీ

## రైతాంగం యూరియాపై

# అధైర్య పడవద్దు



- యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి...
- వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల
- రైతులు అవసరం ఉన్న మేరకే యూరియా తీసుకోవాలి
- రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం.
- అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి..
- పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు..
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వానా కాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘు నందన్‌రావులతో కలిసి యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, పాల్గొన్నారు. 2వ పేజీలో...

## మహారాష్ట్ర వరదల్లో

# కొట్టుకుపోయిన కారు

## జగిత్యాల వాసులు ముగ్గురు గల్లంతు

2 లో..







జగిత్యాల రూరల్ ప్రభాతవార్త : మహారాష్ట్రలోని ఉద్గీర్ సమీపంలో వరద ప్రవాహం ఎక్కువ అవ్వడంతో కారులో ప్రయాణిస్తున్న జగిత్యాల జిల్లా వాసులు నలుగురు మహిళలు ఒక యువకుడు కారు డ్రైవర్ గల్లంతయ్యారు వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల తారక రామారావు నగర్ కు చెందిన ఆఫ్రినా హసీనా సమీనా అఫ్రీన్ సోహెబ్ మహారాష్ట్రలో బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా ఉద్గీర్ జిల్లా కేంద్రానికి సమీపంలో ఒక చిన్న వాగు వద్ద భారీగా వరదరావడంతో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో వాహనం అదుపుతప్పి కారు తోపాటు అందులో పయనిస్తున్న ఐదుగురు క్షణాల్లోనే ప్రవాహంలో కూడా కొట్టుకుపోయారు.

# రైతాంగం యూరియాపై అధైర్య పడవద్దు

**యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి...**
**వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల**
**రైతులు అవసరం ఉన్న మేరకే యూరియా తీసుకోవాలి**
**రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం.**
**ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి..**
**పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు..**
**యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎప్రిల్ లో 1.7, మే లో 1.6, జూన్ లో 1.7, జులైలో 1.6, ఆగస్టులో 1.7 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించి, ఎప్రిల్ లో 1.21, మేలో 0.88, జూన్ లో 0.98, జులై లో 1.43, ఆగస్టులో 0.82 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసిందని అన్నారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ నుండి వచ్చే ఇండెంట్లు వివరాలను జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని కలెక్టర్లకు సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారుమన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణపేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగాన్ని కావాలనే ఇబ్బందులకు గురి చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం

**తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత బీజేపీ పాపమే**

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** తెలంగాణకు రావాల్సిన యూరియా కేటాయింపులు ఇతర రాష్ట్రాలకు పంపిస్తూ, రాష్ట్ర రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం కావాలనే ఇబ్బందులకు గురి చేస్తోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు. తెలంగాణలో నెలకొన్న తీవ్ర ఎరువుల కొరతపై సోమవారం పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ లోక్‌సభలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. యూరియా కొరతను నివారించి సరిపడా ఎరువులు రాష్ట్రానికి కేటాయించాలని ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవితో కలిసి పార్లమెంట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సమస్యపై తక్షణమే చర్చ జరపాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రైతుల గోడును బలంగా వినిపించారు. తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత బీజేపీ పాపమేనని, ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు కేటాయించిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులలో కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి చేరాయని ఎంపీ వివరించారు. దీని వల్ల 5.30 లక్షల మెట్రిక్ టన్నుల భారీ కొరత ఏర్పడిరదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులపై ఆధారపడటం ప్రమాదకరమని హెచ్చరిస్తూ, భారతదేశం ఇప్పటికీ యూరియాలో 20 శాతం, డీఏపీలో 60 శాతం, ఎంఓపీలో 100 శాతం దిగుమతులపై ఆధారపడుతోందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 50 శాతం ఉన్న బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ఎందుకు యూరియా కొరతపై మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బీజేపీకి తెలంగాణ రైతుల పట్ల ప్రేమ లేదని ఆరోపించారు. గత మూడు నెలల నుంచి నిరంతరం ఒత్తిడి తెచ్చినా యూరియా సమస్య ఇంకా అలాగే ఉందని స్పష్టం చేశారు. ఓటు చోరీ కాదండి, ఇప్పుడైతే బీజేపీ వాళ్లు యూరియా చో చేస్తున్నారని సూటిగా ధ్వజమెత్తారు.ఆర్ఎఫ్‌సిఎల్ గురించి మాట్లాడుతూ డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్‌తో మాట్లాడి 10 వేల కోట్ల రుణమాఫీ చేయించి ఫ్యాక్టరీ మళ్లీ స్టార్ట్ అయ్యేలా చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మేక్ ఇన్ ఇండియా పేరుతో ఫ్యాక్టరీ పూర్తిగా లిలిమిస్ మేనేజ్‌మెంట్‌కి గురైందని, 12 లక్షల టన్నుల ప్రొడక్షన్ చేయాల్సిన చోట 9 లక్షల టన్నులే వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ 30శాతం బంద్ అవ్వడం, చైనాఉక్రెయిన్ నుంచి యూరియా రాకపోవడం కేంద్ర వైఫల్యమని ప్రశ్నించారు. రామగుండం ఫ్యాక్టరీకి సంబంధించిన మేనేజ్‌మెంట్ నోయిడా నుంచి జరపడం తగదని, అదే ప్లాంట్ దగ్గరే ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు సరిపడా యూరియా కేటాయించకపోవడం అన్నదాతలపై పెద్ద ద్రోహం అని మండిపడ్డారు.బీజేపీకి తెలంగాణలో 8 మంది ఎంపీలు ఉన్నా రైతుల కోసం ఒక్క మాట కూడా మాట్లాడలేదని తేల్చి చెప్పారు. న్యాయంగా తెలంగాణకు రావాల్సిన ఎరువులను వెంటనే సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు అక్రమంగా దారి మళ్లిస్తున్నారని విమర్శించారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎరువుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆయన కోరారు.




# బదిలీలు అంతర్యమేమిటి

## మితిమీరిన ప్రజాప్రతినిధుల జోక్యం

## ఐదు నెలల్లో ఐదు సార్లు బదిలీ

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** రెండేళ్లకి ఒకసారి ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు,సిబ్బందికి ఒకచోట నుంచి మరోచోటికి బదిలీ సర్వసాధారణం... అయితే అత్యంత కీలకమైన విధులు నిర్వహించే రెవెన్యూ శాఖలో వెనువెంటనే బదిలీలు జిల్లా అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది... ఈ.అంశంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...

**వెనువెంటనే బదిలీ:**

జిల్లా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ ఐదు నెలల్లో ఏకంగా ఐదుసార్లు ఉత్తర్వులు వెలువడటం జరిగింది..ఆపై వెంటనే బదిలీ రద్దు... బదిలీలు,వాటి రద్దు వెనుక ఉన్నది ఎవరు అనే చర్చ జిల్లాలో కొనసాగుతుంది...తన సామాజిక వర్గం వాళ్లను బదిలీ చేస్తే సహించలేని ఓ ప్రజాప్రతినిధి బదిలీలు ఆపుతున్నట్లు సమాచారం.. సాధారణంగా కిందిస్థాయి సిబ్బంది బదిలీల్లో ఏ ప్రజాప్రతినిధులు కూడా పెద్దగా జోక్యం చేసుకోరు...మరి అటువంటిది ఓ బడా ప్రజాప్రతినిధి ఈ విషయంలో కులబంధవుల కోసం బదిలీలు ఆపడం ఏమిటని అధికారులు ముక్కున వేలేసుకుం టున్నారు...

**సాధారణ బదిలీల్లో జోక్యం:**

పరిపాలనపరంగా జరిపే సాధారణ బదిలీల్లో కూడా ప్రజాప్రతినిధుల జోక్యం చాలా జిల్లాలో పెరిగిపోయిందని విమర్శలున్నాయి. జిల్లావ్యాప్తంగా ఒకేసారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ల బదిలీలు చేస్తూ గతంలో ఉత్తర్వులు వెలువడ్డాయి.అయితే ఒకరోజు తిరిగేసరికి స్థానిక ఎమ్మెల్యేలు మాకు తెలియకుండా ఎలా బదిలీ చేస్తారంటూఆపివేశారు.తమకు అనుకూలంగా ఉండేవారిని మినహాయించి, మిగతావారికి పచ్చజెండ ఊపడంతో మొక్కుబడి బదిలీ జరిగాయి.ఇక అప్పటినుండి బదిలీ ప్రక్రియ అనేది జరగడం, ఆగిపోవడం రెవెన్యూ శాఖలో సాధారణంగా మారిందనే చెప్పుకోవచ్చు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల పుణ్యమా అని అవినీతి అధికారులకు కూడా అందలం ఎక్కించే కుర్చీల్లో కూర్చోబెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకరిపై మరొకరు సాకులు చూపుతూ ఇష్టారాజ్యంగా సిబ్బంది కేటాయిం పులు జరపడం రెవెన్యూ వర్గాల్లో నిరాశను నింపుతుంది.ఏది ఏమైనప్ప టికీ అధికారులు, సిబ్బంది బదిలీ చేసేముందు ప్రజాప్రతినిధుల అభిప్రా యం కూడా అధికారులు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడేలా వ్యవస్థను మార్చివేశారన్న అభిప్రాయం కరీంనగర్ జిల్లాలో నెలకొంది. ఇకనైనా ప్రభుత్వ పథకాలను,ప్రజలకు మేలు చేసే అధికారులను బదిలీల పేరిట స్థానచలనం కల్పించకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మహారాష్ట్ర వరదల్లో కొట్టుకుపోయిన కారు

**జగిత్యాల వాసులు ముగ్గురు గల్లంతు**

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని ఉద్గీర్ సమీపంలో వరద ప్రవాహం ఎక్కువ అవ్వడంతో కారులో ప్రయాణిస్తున్న జగిత్యాల జిల్లా వాసులు నలుగురు మహిళలు ఒక యువకుడు కారు డ్రైవర్ గల్లంతయ్యారు వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల తారక రామారావు నగర్ కు చెందిన ఆఫ్రినా హసీనా సమీనా అఫ్రీన్ సోహెబ్ మహారాష్ట్రలో బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా ఉద్గీర్ జిల్లా కేంద్రానికి సమీపంలో ఒక చిన్న వాగు వద్ద భారీగా వరదరావడంతో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో వాహనం అదుపుతప్పి కారు తోపాటు అందులో పయనిస్తున్న ఐదుగురు క్షణాల్లోనే ప్రవాహంలో కూడా కొట్టుకుపోయారు వీరిలో సోహెబ్ కార్ డ్రైవర్ వరద నీటి ప్రవాహం నుంచి బయటపడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్టు సమాచారం మిగిలిన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది గల్లంతైన వారి సమాచారం తెలిసిన వెంటనే వారి బంధువులు స్థానికులు ఘటనాస్థలికి చేరుకున్నారు ఈ సంఘటనతో టీఆర్ నగర్ అంతా విషాద ఛాయలు అలుముకున్నాయి స్థానిక రెస్క్యూ బృందాలు పోలీసుల సహకారంతో ప్రత్యేక బృందాలు గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి ఎడితెరిపిలేని వర్షాల వలన నదీ ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలకు అంతరాయం కలుగుతున్నప్పటికీ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు.



# చిగురుమామిడి లో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండల కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి కార్యక్రమం కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం ఆధ్వర్యంలో సోమవారం రోజున వివిధ కుల సంఘాల, పార్టీల నాయకులతో కలసీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి ఉత్సవంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి గౌడ కుటుంబంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న అప్పుడున్న మొగలాయి సామ్రాజ్య అక్రమాలను, అన్యాయాలను చూసి నేను చనిపోయిన మంచిదే ఈ వ్యవస్థ మీద పోరాటం చేయాలనే పట్టుదలతో 12 మంది సైనికులతో పోరాటం ప్రారంభించి 12,000 మంది సైనికులను తయారు చేసుకుని చివరికి గోల్కొండ కోటను జయించి ఆరు నెలల పాటు పరిపాలించన చరిత్ర చూశాం. ఆయన పరిపాలనలో సామాన్య,మధ్యతరగతి ప్రజల సంక్షేమం కొరకు అప్పుడున్న పీడిత పన్నుల వ్యవస్థను రద్దు చేయడం జరిగింది. ఎంతో గొప్ప పోరాట పటిమ చూసిన అప్పుడున్న బ్రిటిష్ అధికారులు ఆయన వాడిన వస్తువులు, ఆయన విగ్రహం, చరిత్రను లండన్ మ్యూజియంలో ఇప్పటికీ భద్రపరిచి నారు అంటే గొప్ప వీరుడని గుర్తించినారని అర్థం చేసుకోవాలి. కొంతమంది అగ్రవర్ణ రాజులు కావాలనే ఆయన చరిత్రను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం చేసిన వ్యవస్థ ఉన్నది. ఇప్పటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ధైర్యంగా ముందుకు వెళితే కఠినమైన సమస్యలను పరిష్కరించుకునే శక్తి వస్తుందని



ఈ సందర్భంగ మాట్లాడారు. ఈ జయంతి ఉత్సవంలో తాజా మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చిటుమల్ల శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు విజ్జగిరి ఏరుకొండ రమేష్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు సదానందం పూదరి వేణు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీ రామోజీ రాజకుమార్ మార్క రాజు పరకాల కొండయ్య బిఆర్ఎస్ మైనార్ట సెల్ మండల అధ్యక్షుడు ఎండి సర్వర్ పాషా పెసరు శ్రీనివాస్ తాళ్ల పెల్లి కుమార్ బుర్ర సమ్మయ్య కక్కర్ల సంపత్ కురెళ్ళ కిషోర్ నోముల పరశురాములు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

---

# పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### -తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి
### -ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



బడుగు , బలహీన వర్గాలకు చెందిన వారి సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి అన్నారు. సోమవారం అలుగునూర్ కరీంనగర్ వంతెనపై సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మానకొండూరు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముక్కెర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పాల్గొని, మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడని. పాలకుల అణచివేతకు, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం అండగా నిలబడిన ధైర్యశాలి అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల ప్రజల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల సాధన కోసం ఆయన పోరాటాలు అద్భుతమైనవి అన్నారు.పాపన్న ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించారని, చిన్నతనం నుండే పాలకుల అన్యాయాలను గమనించి, వాటిపై పోరాడాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. కొంతమంది సైనికులను కూడగట్టుకుని, గోల్కొండ కోట సమీపంలో ఉన్న షాపూర్ కోటను స్వాధీనం చేసుకుని, అక్కడ ఒక స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారని తెలిపారు. నిజాం పాలనపై తిరుగుబాటు చేసి, ప్రజల పక్షాన నిలబడి, వారిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించారని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి ఇప్పటికీ నేటికీ ఆదర్శనీయమన్నారు. సర్వాయి పాపన్న మార్గంలో పయనించి, సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె నారాయణ గౌడ్, వెంకటేశ్వర్లు, ఉల్లెంగుల ఓదెలు, గుగ్గిళ్ళ మహేష్, గుంజపడుగు, ఎస్.కె కొండవేని తిరుపతి ,బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

---

## వాగేశ్వరిలో ఓరియంటేషన్ కార్యక్రమం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**




మండల కేంద్రంలోని రామకృష్ణ కాలనీ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా బి. టెక్ మొదటి సంవత్సరములో చేరే విద్యార్థుల తల్లిదండ్రులకు సోమవారము అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రెటరీ గండ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు మొదటి దశ నుంచే ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరి తమ తల్లిదండ్రుల కోరికలు



నెరవేర్చాలని కోరారు విద్యార్థులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ విభాగాలలో ఉన్న లాబరేటరీస్, విద్యార్థులు పాటించవలసిన నియమాల గురించి వివరించారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వారి అనుభవాలను మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పంచుకున్నారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సాంకేతిక విద్య పట్ల అవగాహన తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. వారు చేసిన పలు సూచనలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కళాశాల జనరల్ సెక్రెటరీ హామీ ఇచ్చారు కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ డి శ్రీనివాస్ రెడ్డి, వి వినోద్ సిహెచ్ ప్రకాష్ రెడ్డి ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## విషపు జ్వరంతో పారిశుధ్య కార్మికుడు మృతి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిజుట్టు స్వామి (50) అను వ్యక్తి తీవ్ర విష జ్వరంతో బాధ పడుతూ సోమవారం రోజున మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడు గాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్నట్లు, మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు సంతానంగా ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన స్వామి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని, ప్రభుత్వం ఆ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని గ్రామ తాజా,మాజీ సర్పంచ్ సన్నిల్ల వెంకటేష్, రైతు సంఘం (సొసైటీ ఎఫ్ పి ఓ )అధ్యక్షులు మంద శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు కోరుతున్నారు. గ్రామంలో అందరితో స్నేహ పూర్వకంగా ఉండే స్వామి మరణం విన్న గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



---

# నేరాలు-దారుణాలు

## ఒకరి మరణానికి కారణం అయిన నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట్ల గంగవ్వ తేదీ 2021 జనవరి 24 తేదీన రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో తమ బంధువుల ఇంట్లో ఫంక్షన్ కు టిఎస్ 01 యూఏ 3856 అనే నెంబర్ గల టాటా ఏసీ లో ప్రయాణిస్తుండగా వాహనం నడుపుతున్న డ్రైవర్ పరంకుశం వంశీకృష్ణ సెల్ ఫోన్ మాట్లాడుతూ అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో జగిత్యాల రూరల్ మోరపల్లి గ్రామ శివారులో వాహనం బోల్తా పడడంతో వాహనంలో ప్రయాణిస్తున్న తోట్ల గంగవ్వ తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మరణించింది మృతురాలి కోడలు మెరుగు రాధ ఫిర్యాదుతో చేయడంతో అప్పటి జగిత్యాల రూరల్ ఎస్.ఐ చిరంజీవి నిందితుడి పై కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ విచారణ చేసిన అనంతరం ఛార్జ్ షీటు దాఖలు చేశారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మలికార్జున్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితుడికి 2 సంవత్సరంల జైలు శిక్షతో పాటు 3500 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు కేసును పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను సాక్ష్యలను కోర్టులో ప్రవేశ పెట్టి శిక్ష పడటానిక కృషిచేసిన పీపీ మల్లికార్జున్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఎస్.ఐ చిరంజీవి సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ సి ఎం ఎస్ కానిస్టేబుల్ కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## మనస్థాపంతో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన బందెల రాజశేఖర్ ఒంటరితనంతో బాధపడి తీవ్ర మనస్థాపంతో 2025 ఆగస్టు 17 తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు కాగా అతని భార్య గత మూడు నెలల క్రితం అనారోగ్య సమస్యలతో మృతిచెందిందని స్థానికులు తెలిపారు మృతుని తల్లి బందెల గంగు ఫిర్యాదుతో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## తన తండ్రి ఉద్యోగం తనకు ఇవ్వడం లేదని కలెక్టరేట్‌లో ఆత్మహత్యకు యత్నించిన యువకుడు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



తన తండ్రి ఉద్యోగం ఇవ్వడం లేదని పెద్దపల్లి కలెక్టరేట్‌లో కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బండి సతీష్ అనే వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. బండి సతీష్ తండ్రి మధునయ్య కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటలో ప్రాథమిక పాఠశాలలో గత 45 సంవత్స రాలుగా పార్ట్ టైం స్వీపర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున తన తండ్రి విధి నిర్వహణలో విష పురుగు కాటు వేయడంతో అస్వస్థతకు గురై కరీంనగర్ ఆస్పత్రులో చేర్పించామని, ఆరోగ్యం విషమించడంతో, 29 తేదీన వరంగల్ ఎంజీఎంకి తరలించగా, చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందాడని తెలిపారు. విధి నిర్వహణలో చనిపోవడంతో తమ కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ఆవరణలో మృతదేహంతో, మృతుని బంధువులు ఆందోళన చేపట్టడంతో అధికారులు ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని మాట ఇచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేర్చకపోను, ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటున్నారని ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నాడు. అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ న్యాయం జరగడం లేదని, ఆందోళన చెంది సోమవారం కలెక్టరేట్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన అధికారులు 108లో జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### ఐదుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్

**జగిత్యాలటౌన్ ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లిలో సోమవారం నాడు పేకాట స్థావరంపై జగిత్యాల టౌన్ పిఎస్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారిని టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడుల్లో రూ. 80,600 రూపాయలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ వెల్లడించారు.

## మండల స్థాయి భోదనాభ్యాసన సామాగ్రి మేళా

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల మండల స్థాయి భోదనాభ్యాసన స్థాయి మేళ ఎస్సారెస్పీ క్యాంప్ గడి ప్రాథమిక పాఠ శాలలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల నుండి తెలుగు, ఇంగ్లీష్, గణిత, సామాన్య శాస్త్ర ప్రదర్శన వస్తువులు, ఎకో ఫ్రెండ్లీ , లో కాస్ట్ నౌ కాస్టకా ఫ్రెండ్లీ , ప్రకృతి, పరిసరాలు,నిత్య జీవితంలో ఉపయోగకరమైన ప్రదర్శన లు చాలా చక్కగా, ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. ప్రదర్శనలో సుమారు 100కు పైగా ప్రదర్శనలు ప్రదర్శించగా, ఉత్తమ మైన 10 ప్రదర్శనలను జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని, జిల్లా స్థాయికి సెలెక్ట్ అయినా పది స్కూల్ లకు ప్రశంసా పత్రాలను మండల విద్యాధికారి గంగుల నరేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నల్ల భూమయ్య , క్రిష్ణ మోహన్ రావు, శ్రీనివాస్, గడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సభాధ్యక్షులు నునావత్ రాజు, సి.ఆర్.పి లు పి.గంగాధర్, దేవేందర్, జ్యోతి, సత్య నారాయణ రావు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన రెండు ఇండ్లు తప్పిన పెను ప్రమాదం...

### కూలిన ఇండ్లను సందర్శించిన జువ్వాడి నర్సింగ్ రావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని 30 వార్డు బెండపల్లిలో గత కొద్దిరోజుల కురుస్తున్న భారీ వర్షాల వలన రెండు ఇండ్లు కూలాయి. ఇంటి యజమానులు ఎండి అమిరుద్దీన్, ఎండి లతీఫ్ లు అప్రమత్తంగా ఉండడం వలన ప్రమాదం తప్పింది. ఇండ్లు కూలిన విషయం తెలిసిన కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, తహసిల్దార్ కృష్ణ చైతన్య, కమిషనర్ రవీందర్లతో కలిసి సందర్శించారు. తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేసిన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వం ద్వారా సహాయం కింద 1 లక్ష 20 వేల అందజేయాలని తహాసిల్దార్, కమిషనర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## గోదారమ్మకు పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ ప్రాంతానికి వర ప్రధాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సోమవారం గోదారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడం గోదావరి నది ఉధృత ప్రవాహం తో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా



మారింది. దీంతో వరద గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోచంపాడు లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వద్ద గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బాణాసంచా కాల్చుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మెట్టుపల్లి కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు అల్లూరి మహేందర్రెడ్డి, పెరుమళ్ళ సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, హఫీజ్, శ్రీనివాస్, కొమిరెడ్డి లింగారెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## హుజురాబాద్ - జమ్మికుంటలలో ఘనంగా సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గౌడ సంఘం, బిసి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఐక్యం చేసి పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలోని సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామంలో నుండి పోరాటయోధుడు సర్వాయి పాపన్న చేసిన పోరాటం దేశవ్యాప్తంగా పేరు పొందిందని అన్నారు. పాపన్న పోరాట తత్వాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, న్యాయవాది ముక్కెర రాజు, మాజీ కౌన్సిలర్లు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, చింత శ్రీనివాస్ గౌడ్, నాయకులు కెక్కర్ల సారయ్య, వేల్పుల ప్రభాకర్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, పంజాల తిరుపతి గౌడ్, ఇప్పకాయల సాగర్, చిట్టంపల్లి నాగరాజు గౌడ్, సొల్లు మహేందర్, మార్త రవీందర్, తాండవరం విష్ణుమూర్తి, కుమార్, సంగెం సత్యనారాయణ పాల్గొన్నారు.

**-- జమ్మికుంటలో...** జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి, ఆరెల్లి మల్లయ్య, రాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 350 సంవత్సరాల క్రితమే ఎస్సీ, బిసి, బహుజన కులాలను అణచివేస్తున్న సందర్భంలో భూస్వాములు, పెత్తందారుల పై సర్దార్ సర్వాయి పాపన్న తిరుగుబాటు చేసి బహుజన కులస్తులందరిని ఏకం చేసి హైదరాబాద్ గోల్కొండ ఖిల్లా పై మొగల్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసి వారిని ఓడించి గోల్కొండ సామ్రాజ్యాన్ని కొన్ని సంవత్సరాలు పాలించారని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వాయిపేటలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహంతో పాటు ఆ గుట్టను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పుర ప్రముఖులు సుంకరి రమేష్, పరశురాం, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, హమాలి సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, శ్రీపతి నరేష్ గౌడ్, పొనగంటి సారంగం, దేశిని రాధా సదానందం, నాయకులు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, తోట స్వప్న, పిడుగు భాగ్యలక్ష్మి, బొంగొని సదానందం, సట్ల చిరంజీవి, చిలుముల రామస్వామి, వొజ్జ శీను, రామచంద్రం, సంపత్, యూత్ నాయకులు సునీల్, ఖలీల్, శివకృష్ణ, మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ గర్భ గుడి దర్వాజా ఆరోహణ పూజ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని శివాలయం పున: నిర్మాణంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గర్భగుడి దర్వాజా ఆరోహణ పూజా కార్యక్రమం శాస్త్రోక్తంగా



వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. దర్వాజా ఆరోహణ కార్యక్రమంలో దర్వాజా దాత కోడం రాజేశ్వరి సదానందం, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అర్చకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటి సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.




## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని యూసుఫ్ నగర్, మాదాపూర్, ఐలాపూర్, పైడిమడుగు గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో బహుజన వీరుడు, గౌడల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సర్వాయి పాపన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలీకుడని శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాటం చేశాడో పాపన్న సైతం తెలంగాణలో ముస్లిం పాలన అంతానికి పోరాటం చేశారన్నారు. ఒక సామాన్య వ్యక్తి శత్రుదుర్భేద్యమైన కోటలను వశపరచుకోవడం పాపన్న వ్యూహానికి నిదర్శనమన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కల్వకోట విద్యార్థులు ఎంపిక.

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కల్వకోట గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బాలుర విభాగంలోఎండి నోమన్, బాలికల విభాగంలో వసుధ లు ఆదివారం రోజున జగిత్యాల మినీ స్టేడియంలో జరిగిన అండర్ 15 వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో ఈనెల 18,19 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, పాఠశాల పిఈటి సాగర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## భూ కబ్జా పై ప్రజావాణిలో ఫిర్యాదు...

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 485 లో గల 4 ఎకరాల 35 గుంటల భూమిని 1991 సంవత్సరములో ప్రభుత్వం అదే గ్రామానికి చెందిన సుమారు 15 మంది నిరుపేదలకు పంపిణీ చేశారు. అప్పటి ప్రజాప్రతినిధి తన పరపతి ఉపయోగించి వారిని భయభ్రాంతులకు గురి చేసి కబ్జా చేసుకొని అప్పటి నుండి నేటి వరకు కాస్తులో కొనసాగుతున్నాడని, అట్టి భూమిని కబ్జా దారునుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంపిణీ చేయాలని సోమవారం అదే గ్రామానికి చెందిన పంజాల సతీష్, చేపూరి రాజు, రాపర్తి రవి, రాపర్తి కొండాల్, రాపర్తి శ్రీనివాస్, చందుపట్ల శ్రీధర్ రెడ్డి లు కరీంనగర్ కలెక్టరేట్ లో ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన జిల్లా అధికారులు ప్రజావాణికి హాజరైన తహశీల్దార్ అంబటి రజిత ను పరిశీలించి విచారణ జరుపాలని ఆదేశించినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు.

# హమాలీలకు ప్రభుత్వం ఉండగా ఉన్నది

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హమాలీల ప్రభుత్వం అండగా ఉన్నదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ ఎల్ ఎల్ గార్డెన్స్ లో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా మహా సభ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జగిత్యాల జిల్లా హమాలీ యూనియన్ సభ్యులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ హమాలి కార్మికులతో మంచి ఎంఅనుబంధం ఉం ఈది కష్టానికి మారుపేరు కష్ట జీవులు హమాలీ కార్మికులుమార్పుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మారాల్సిన అవసరం ఉందనిజిల్లా కేంద్రం లో హమాలీ యూనియన్ కార్యాలయం విషయంలో నా వంతుగా కృషి చేస్తానని ప్రతి ఒక్క హమాలీ కార్మికుడు లేబర్ ఆఫీస్ లో లేబర్ కార్డు తీసుకోవాలని,చాలా లాభాలు ఉన్నాయి అని అన్నారు. జిల్లా కేంద్రం లో హమాలీ యూనియన్ కార్యాలయం విషయంలో నా వంతుగా కృషి చేస్తానని ప్రతి ఒక్క హమాలీ కార్మికుడు లేబర్ ఆఫీస్ లో లేబర్ కార్డు తీసుకోవాలని,చాలా లాభాలు ఉన్నాయి అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద గోదాం నిర్మాణాలు జగిత్యాల, జాబితాపూర్‌లో నీర్మిస్తున్నాం.. మామిడి మార్కెట్ లో కూడా పెద్ద షెడ్ లను నిర్మించాం తద్వారా హమాలీలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుంది.హమాలి కార్మికులకు నేడు రేషన్ కార్డులు,సన్న బియ్యం,ఉచిత కరెంట్,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇందిరమ్మ ఇండ్లతో లబ్ది చేకూరింది అని అన్నారు.హమాలీ కూలీలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సామ్రాజ్యం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొమురయ్య, గౌరవాధ్యక్షులు రాజేశం, పట్టణ అధ్యక్షులు గంగారాం, అన్ని మండల అధ్యక్షులు హమాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు గోదాం నిర్మాణాలు జగిత్యాల, జాబితా పూర్ లో నీర్మిస్తున్నాం..మామిడి మార్కెట్ లో కూడా పెద్ద షెడ్ నిర్మించాం తద్వారా హమాలీలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుంది.హమాలి కార్మికులకు నేడు రేషన్ కార్డులు,సన్న బియ్యం,ఉచిత కరెంట్,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇందిరమ్మ ఇండ్లతో లబ్ది చేకూరింది అని అన్నారు.హమాలీ కూలీలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సామ్రాజ్యం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొమురయ్య, గౌరవాధ్యక్షులు రాజేశం, పట్టణ అధ్యక్షులు గంగారాం, అన్ని మండల అధ్యక్షులు హమాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## పెద్దపల్లికి చేరిన రేజంగ్ల రజ్ కలశయా

-ఘన స్వాగతం పలికిన అఖిల భారత యాదవ మహాసభ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రేజంగ్ల రజ్ కలశ యాత్ర పెద్దపల్లికి సోమవారం చేరింది. పెద్దపల్లి పట్టణం కమాన్ వద్ద రేజంగ్ల రజ్ కలశ యాత్రకు అఖిల భారత యాదవ మహాసభ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, తమ్మడబోయిన ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘన స్వాగతం పలికారు. కమాన్ నుండి జండా వరకు యాత్ర కొనసాగించిన అనంతరం కలశనాకి వందనం చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన సైనికుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తలపెట్టిన యాత్రను ఉద్దేశించి పెద్దపల్లి మండలం మాజీ సైనికుడు మేకల విజయ్ కుమార్ యాత్ర విశేషాలను వివరించారు. 1962లో భారతదేశం, చైనాతో యుద్ధం చేస్తున్న సమయంలో చైనా సైనికులతో వీరోచితంగా పోరాటం చేసి సుమారు 3000 సైనికులకు చైనా సైనికులను చంపి 114 మంది యాదవ సైనికులు వారి రక్తాన్ని చిందించి వీరమరణం పొందారని తెలిపారు. ఆ రక్తంతో కలిసిన మట్టిని కలశంలో వేసుకొని దేశవ్యాప్తంగా పర్యటన చేస్తూ అహిర్ రెజిమెంట్‌ను పునరుద్ధరణ చేయాలని గొప్ప సంకల్పంతో ఈ యాత్ర సాగుతున్నదని, ఈ యాత్ర భారతదేశ దేశభక్తికి సంబంధించిన అంశం అని, యాదవుల శౌర్యానికి ఒక ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పోసాని శ్రీనివాస్ యాదవ్, రాజం మహంత కృష్ణ, అట్ల సాగర్ యాదవ్, మల్లేతుల నాగరాజు యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసిన మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులను కలిసి ఇళ్లను సందర్శించి వాటిని తొందరగా కట్టుకొని ప్రభుత్వం నుండి పొందాల్సిన 5లక్షల రూపాయల సహాయాన్ని పొందాలని సూచించారు ఇళ్ల నిర్మాణం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే మా నాయకుల దృష్టికి తీసుకు వస్తే వారు ఎమ్మెల్యే విజయరమణా రావు తో మాట్లాడి మీకు కావలసిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అందర్ని సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ రాజయ్య, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, కందుల సదాశివ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సిరిసెట్టి రాహుల్ గౌడ్, రమణారెడ్డి,ఎండి రఫీ ,ఉడిగే సదయ్య,జాగిరి కిషోర్, తాళ్లపల్లి శ్రీనివాస్, కోడం శ్రీనివాస్ ,కత్తర్ల రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గణపతి మండప నిర్వాహకులు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి: ఎస్సై రమేష్

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన చేసే నిర్వాహకులు ఆన్లైన్లో వారి వివరాలు నమోదు చేసుకోవాలని అలాగే భద్రత బందోబస్తు కొరకై ఆన్లైన్ వెబ్సైట్ నందు పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని మండపం వద్ద వాలంటీర్లు కమిటీ సభ్యులు 24 గంటలు ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలకు అధిక శబ్దం చేసే డీజే లకు అనుమతి లేదని గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధమై ఉందని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు సభ్యులు కమిటీ సభ్యులు పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండప నిర్వాహకులకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్లో వారి వివరాలను నమోదు చేసుకోవాలని వెబ్సైట్ నందు వినాయక మండప వివరాలను పూర్తిగా నమోదు చేసుకోవాలని పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని అత్యవసరమైతే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని ఎస్సై రమేష్ తెలిపారు.

## 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ

జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీకు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద స్ప్రేయర్స్ (హ్యాండ్, బ్యాటరీ పవర్) , రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి 50 శాతం రైతులపై పంపిణీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లబ్ది కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆపరేటర్లు పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీఓ

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండల కేంద్రమైన సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం ఎంపీడీవో గంగాధర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యతగల భోజనాన్ని విద్యార్థులకు పెట్టాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి అనేక అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన వంతెన మార్గం మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి

### జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావాసంత సురేష్

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పుర్ మండలంలో తుంగురు, కండ్లపెల్లి గ్రామల మధ్యలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి ముందర రోడ్డు మార్గం అకాల వర్షాలతో కుంగిపోయి ప్రమాదకరంగా మారిందని మండల బి.ఆర్.ఎస్ నాయకులు జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ కి తెలుపగా ఆదివారం రోజున మండల బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి తక్షణమే మరమ్మతులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల సుమన్ గౌడ్ మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు నాయకులు లింగన్న,రామన్న రామ చంద్రం కొమురవెల్లి శేఖర్, యువ నాయకుడు మ్యడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జూలపల్లి ఎస్సై కి ఘన సన్మానం




జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ స్వతంత్ర దినోత్సవం రోజున ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సై సనత్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సై సనత్ కుమార్ మండలంలోని పలు గ్రామాలలో నిఘా నేత్రాలు అమర్చడమే కాకుండా కొన్ని ముఖ్యమైన కేసులను ఛేదించి కమ్యూనిటీ మీటింగ్ ల ద్వారా ప్రజలకు యువత పక్కదారి పట్టి చెడు అలవాట్లు,డ్రగ్స్ , దొంగతనాలకు, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా వారికి పూర్తి అవగాహన కల్పించాడనితెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కొనరావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు దాడి కుమార్ యాదవ్,బెజ్జంకి సంతోష్ కుమార్,మోదుంపల్లి అజయ్ పాల్గొన్నారు.

## విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -రామగుండం నగర డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త:



విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. న్యూ మారేడుపాకలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరాల వ్యాప్తి కారణమవుతున్న దోమల నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు. తమ పరిసరాలలో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరగకుండా ,నీళ్ళు నిల్వఉండ కుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కంపోస్ట్ యార్డ్‌లో వెస్ట్ ఆడిట్ నిర్వహించారు. డంపింగ్ యార్డ్ సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల సరఫరా

### మండల వ్యవసాయాధికా కాంతాల అలివేణి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025లో భాగంగా సన్న, చిన్న కారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల సరఫరా చేయనుందని పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కాంతాల అలివేణి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి మండలానికి గాను బ్యాటరీ స్ప్రియర్స్ మొత్తం 230 అందుబాటులో ఉన్నాయని, అందులో జనరల్ కేటగిరి లో210, ఎస్సీ కేటగిరిలో 40, ఎస్‌టి కేటగిరీలో 7, పవర్ ఆపరేటర్ స్ప్రియర్స్ మొత్తం 49, జనరల్ కేటగిరి 40, ఎస్సీ కేటగిరి 8, ఎస్సీ కేటగిరి 1, రోటోవేటర్స్ మొత్తం 14, జనరల్ కేటగిరి 10, ఎస్సీ కేటగిరి 2, ఎస్టీ క్యాటగిరి 2, సీడ్ కం పార్టీ గ్రిల్ మొత్తం 3, జనరల్ కేటగిరి 2, ఎస్సీ కేటగిరి 1, ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొదలగునవి మొత్తం 14, జనరల్ కేటగిరి 11, ఎస్సీ కేటగిరి2, ఎస్టీ కేటగిరి2, బండు ఫార్మర్ మొత్తం 3, జనరల్ కేటగిరి 2, ఎస్సీ కేటగిరి 1, పవర్ విడర్ మొత్తం 2 జనరల్ కేటగిరి 1, ఎస్సీ కేటగిరి 1, బ్రష్ కట్టర్ మొత్తం 4 జనరల్ కేటగిరి 2, ఎస్సీ కేటగిరి 1, ఎస్టీ కేటగిరి 1 అందుబాటులో ఉన్నాయని వివరించారు. వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు పెద్దపెల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో సోమవారం శ్రీ సర్దార్



సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు గౌడ కులస్తులు,గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేర్చే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు అడ్డగుంట చంద్రయ్య, పంజాల లచ్చయ్య,మడ్డి చిన్న అంజయ్య,కోడూరి సత్తయ్య, కోడూరి నర్సయ్య,బత్తిని రాజయ్య, అడ్డగుంట పరుశురాములు,మడ్డి శ్రీనివాస్,కోడూరి నర్సయ్య,అడ్డగుంట ధర్మరాజు,గ్రామ పంచాయతీ కార్యదర్శి గాదం సతీష్,తాజా మాజీ సర్పంచ్ సొల్లు శ్యామ్,మాజీ సర్పంచ్ గోడిసేల రవి,గొట్టం హన్మాంతరెడ్డి,చిప్ప రమేష్,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధురాలు మల్లమ్మ మృతి

### -అంత్యక్రియలు నిర్వహించిన వృద్ధాశ్రమ నిర్వాహకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనాధ వృద్ధురాలు మల్లమ్మ మృతి చెందడంతో ఆశ్రమ నిర్వాహకులు అన్ని తామై అంత్య క్రియలు నిర్వహించి మానవ త్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల అర్బన్ పరిధిలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి సమీపంలో శివ గాయత్రి వృద్ధాశ్రమంలో అనాధ అయినా మల్లమ్మ గత కొంత కాలంగా ఆశ్రయం పొందుతోంది. సోమవారం వృద్ధురాలు మల్లమ్మ మృతి చెందింది. మల్లమ్మకు అయిన వారు ఎవరూ లేకపోవడంతో వృద్ధాశ్రమ నిర్వాహకులు రంగు రాజయ్య, ఆశ్రమ సభ్యులు ఆమే అంత్యక్రియలు నిర్వహించారు.

## తెలంగాణ భవన్‌లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

### -పాల్గొన్న మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ భవన్ లో జరిగిన సర్వాయి పాపన్న జయంతి లో మాజీ మంత్రి జి రాజేశం గౌడ్ పాల్గొన్నారు. ప్రభుత్వ గతంలో లిక్కర్ షాపులలో, బార్ల లో గౌడ జాతికి ఇస్తానన్న రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని కోరారు. అలాగే మూసివేసిన కల్లు దుకాణాలను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెసుకు ప్రభుత్వం బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు అమలుచేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, దాసోజు శ్రవణ్, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమా,పల్లె రవి కుమార్, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు పాల్గొన్న ప్రజాప్రతినిధులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల జిల్లాలోని సర్దార్ సర్వాయి పాపన్న జక్షన్ లో ఇటీవల నూతనంగా నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఉత్సవాలు నిర్వహించిన జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ ,జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘం టిఅధ్యక్షులు డా చంద్రశేఖర్ గౌడ్ కాంటెస్టెంట్ అల్ఫోర్స్ నరేందర్ . జగిత్యాల జిల్లా పట్టణ నాయకులు మరియు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈరోజు 375 వ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో లీలితి సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఒక గౌడ కులస్తులకు కాకుండా బడుగు బలహీన వర్గాల నేతగా చెప్పారు,అందరూ అయినను స్పూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు, తదుపరి జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ మొదటిగా బెల్ట్ షాపులు మూసివేసినప్పుడే గౌడుల బ్రతుకులు బాగు పడతాయని అన్నారు.ఇందులో పాల్గొన్న వారు తిరుపతి గౌడ్,నర్సయ్యా గౌడ్ , ,కొత్తకొండ గంగాధర్ ,సత్యనారాయణ గౌడ్ , దుర్గపు రవీందర్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ వివిధ మండల ప్రెసిడెంట్లు బొల్లాపల్లి శ్రీనివాస్ గౌడ్ ,శీలం రమేష్ గౌడ్ , ముత్తుకూరి ప్రసాద్ గౌడ్ బుర్ర తిరుపతి గౌడ్ ,చెట్లపెల్లి సత్యనారాయణ గౌడ్ ,ముద్దం సత్యనారాయణ గౌడ్ గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ మరియు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



## సోమేశ్వర కొండ కింద మహా అన్నదానం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ కనక సోమేశ్వర స్వామి కొండ కింద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సోమవారం. మల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ఉప అధ్యక్షులు పోగుల నారాయణ కనక సోమేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నాడం జరిగింది ...ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,గడ్డం తిరుపతి రెడ్డి,కళ్ళెం నాగేష్ రెడ్డి, పెంట ఆనంద్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప అలయంలో మహాబిల్వార్చన

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి వారికి మహాబిల్వార్చన మహోత్సవం నిర్వహించారు. అనంతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, అష్టోతర పుజలు నిర్వహించారు. అనతరం భక్తులకు తీర్ధ ప్రసాధ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,చిట్యాల నరేష్,బండారి విజయ్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీషు వారిని గడగడలాడించిన భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ

### – ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



బ్రిటీషు పాలనలో మగి పోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటీషు వారిని గడగడ లాడించిన భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా వేములవాడలోని సుభాష్ నగర్‌లో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంకుశ బ్రిటీష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశ భక్తులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు.

## మండల స్థాయి టీ ఎల్ ఎమ్ మేళా

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండల కేంద్రము లో సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉదయము 10.00 గంటలకు మండల స్థాయి టీ ఎల్ ఎమ్ మేళా నిర్వహించారు.ఇట్టి టీ. ఎల్.ఎమ్ మేళా యందు మండలంలోని ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు 4 సబ్జెక్టులలో టీ. ఎల్. ఎమ్ లు తయారు చేసుకొని హాజరు అయ్యారు. ఈ మేళా కార్యకరమానికి ఎంపీడీఓ గంగాధర్ సందర్శించివిద్యార్థులలో జ్ఞానాన్ని సమర్థవంతంగా అభివృద్ధి చేసేటువంటి,భాషా సామర్థ్యాలను గణిత సామర్థ్యాలను పెంచే విధంగా ఉండే అభ్యసన సామాగ్రి ని తయారు చేసి ఉపయోగించాలని పేర్కొన్నారు.అనంతరం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఉత్తమమైన అభ్యసన సామాగ్రి ని తయారు చేసిన పదిమంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషోర్ ప్రధానోపాధ్యాయులు తొగిటి సత్యనారాయణ మూర్తి, అచ్యుత రెడ్డి, శంకరయ్య మండలోజు వేణుగోపాల్ గోవర్ధన ప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధికి పాటుపడాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ముత్యాల పోచమ్మ ఆలయ అభివృద్దే లక్ష్యంగా కొత్త పాలకవర్గం పాటుపడాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం మండలంలోని అంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారా నికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు పూర్ణ కుంభముతో అర్చకులు స్వాగతం పలికారు. చైర్మన్ గా కోలపురి అంతగిరి, సభ్యులుగా గొట్టపర్తి ముత్యం, చెన్ని పోచవ్వ,కుంబం ముత్తయ్య,మిరిదొడ్డి శంకరయ్య,ఎల్కపల్లి మల్లయ్య,పల్లె తిరుపతిరెడ్డితో ప్రమాణ చేయించారు.ఆయన మాట్లాడుతూ కొత్త పాలవర్గం ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఆలయ నిధుల మంజూరికి సంబంధిత అధికారులు,



ప్రతినిధులను సంప్రదిస్తానని నూతన చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మారుతీరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, జువ్వాడి మన్మోహన్, ఆనంద్ రెడ్డి, జ్యోతి, విజయలక్ష్మి, తీగల పుష్పలత, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మానేరు పరిసర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు మత్తడి దూకే అవకాశాలు ఉన్నందున మానేరు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మారుతి రెడ్డి కోరారు. సోమవారము సాయంత్రం మండల పరిధిలోని మానేరు ప్రాజెక్టు లోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు. మత్తడి దూకే సమయంలో ప్రాజెక్టు పరిసరాలకు ఎవరు వెళ్లకూడదన్నారు. కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు బయటకు రాకుండా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో చాటింపు వేయాలని కోరారు. పురాతన ఇండ్లలో ఎవరు నివాసం ఉండరాదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగిపొర్లి భారీగా వరద నీరు చెరువులకు కుంటలకు వచ్చి చేరుతుందని ఎవ్వరు కూనీ ఆయా ప్రాంతాల వైపు వెళ్లకూడదని సూచించారు. కాలువలు, వాగులు దాటి వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, గొర్ల కాపరులు కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాలకు పురాతన ఇండ్లు కూలీ ప్రమాదం ఉందని ముందస్తుగానే వాటిని ఖాళీ చేయాలన్నారు. భారీ వర్షాల మూలంగా ఏమైనా సంఘటనలు జరిగిన పక్షంలో తక్షణం సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం చేరవేయాలని కోరారు.

## వైభవోపేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

.ఘనంగా శ్రీకృష్ణుని శోభాయాత్ర.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్,మందాటి తిరుపతి యాదవ్ ల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య లు హాజరయ్యారు. తాడూరు చౌరస్తాలో యాదవులు పండుగ వాతావరణం లో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో యాదవ సంఘం నాయకులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు..ఈ సందర్భంగా యాదవులు రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగాలని యాదవ సంఘం నేతలు పిలుపునిచ్చారు. అనంతరం లడ్డూ వేలం పాట నిర్వహించగా లడ్డు వేలం పాటలో 20వేల రూపాయలకు గోపాల్ రావు పల్లె గ్రామానికి చెందిన గొట్ల మధు యాదవ్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు జక్కుల



నాగరాజు యాదవ్,ఎన్నారై జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అరకుటి మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షుడు చరణ్ యాదవ్, కోశాధికారి మోతె మహేష్ యాదవ్, జిల్లా నాయకులు గొట్ల ఐలయ్య యాదవ్, కార్యదర్శి చెన్నవేని తిరుపతి యాదవ్, సహాయ కార్యదర్శులు మేఖల రమేష్, అన్నవేని రాజు, సంస్కృతిక కార్యదర్శి ధోరగొల్ల రాజేశం, ప్రచార కార్యదర్శులు జక్కుల కొమురయ్య, సింగర వేణి లచ్చయ్య, ముఖ్య సలహాదారులు అరకుటి మహేష్, కొత్తపల్లి శ్రీనివాస్, బీనవేని మల్లేశం, కురుమ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్, కార్యవర్గ సభ్యులు ఉడతల కుంటయ్య, శ్యాగ దేవయ్య, జగ్గాని రాజేశం, మల్లారవు తిరుపతి, యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మొగల్ దురగతాలను ఎదిరించి నిలిచిన తెలంగాణ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక తెలంగాణ స్థూపం ప్రధాన రహదారిలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు చేరాల వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ పీడిత జనులు బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న పలువురు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అంతటి మహోన్నత వ్యక్తి తెలంగాణ పుట్టడం గర్వకారణం అన్నారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పాపగారి వెంకటస్వామి గౌడ్, బంగ్లా రాజు గౌడ్, పాపగారి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీపురం రాజు గౌడ్, నవీన్ గౌడ్, కిషన్ గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్లా



సుదర్శన్ గౌడ్, పాప గారి యాదగిరి గౌడ్,!! గొల్లపల్లి నాగరాజ్ గౌడ్, గొల్లపల్లి నరేష్ గౌడ్, గడ్డపూరం బిక్షపతి గౌడ్, సాహెబ్ గారి స్వామి గౌడ్, నారాయణ గారి కిష్ట గౌడ్, తాళ్ల బాలకిషన్, గుర్రం నాగరాజ్ గౌడ్, ఖుషి గుంపుల సురేష్, ఖుషి గుంపుల కిషన్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఏగదండి స్వామి, మాజీ వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు, తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త:

సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## ఎగువ మానేరులో పెరుగుతున్న నీటిమట్టం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:రెండు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుతుంది. భారీగా వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. 31 పిట్ల ఎత్తున ఎగువ మానేరు జలాశయంలో వరద నీరు సోమవారం సాయంత్రం వరకు 29 ఫిట్లకు చేరుకుంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పల్వంచ వాగు, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం కూడెల్లి వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో దాని ద్వారా వస్తున్న వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. ప్రాజెక్టుకు ప్రాణాధారమైన పల్వంచ, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం కూడెల్లి వాగుల ద్వారా వచ్చిన వరద నీటితో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతుంది. వరద ఉధృతి ఇలాగే కొనసాగితే సోమవారం ఉదయం లోపు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా మండలంలోని పలు చెరువులు కుంటలకు వరద నీరు వచ్చి చేరుతుంది.

## బాధిత కుటుంబానికి ఉపాధ్యాయుల సాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని దాచారం గ్రామములో ఇటీవల విద్యుత్ షాకుతో మరణించిన కరకవేణి లక్ష్మి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ఆర్థిక సాయం చేశారు. లక్ష్మి భర్త కరకవేణి రాజు అంధుడు, కొడుకు వరుణ్, వైష్ణవి చిన్న పిల్లలు కావడముతో చలించిన ఉపాధ్యాయులు తమ వంతు సాయంగా 10 వేల రూపాయల నగదు అందించారు. ఇద్దరు పిల్లలు ప్రభుత్వ బడిలో విద్యనభ్యసిస్తున్నారు. కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తమ వంతు సాయమందించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గౌడ సంఘం!! !!ఆధ్వర్యంలో!!సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య మాట్లాడుతూ!!పీడిత, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు.!!మొఘల్ సైన్యాన్ని సైతం ఎదిరించి నిలబడిన వీరుడు పాపన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, అంతటి శ్రీనివాస్, బండారి రాజు, అంతటి శ్రీకాంత్, అంతటి సత్తయ్య, ముత్యం మల్లయ్య, కొయ్యడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శిథిలా వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను ఇండ్లను గుర్తించి ఇండ్లను ఖాళీ చేపించాలి

.సూర్యాపేట , ఆగస్ట్ 18 ప్రభాతవార్త

:కలెక్టరేట్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో, మున్సిపాలిటీలలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహించాలని అలాగే నీటి ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనిఅన్నారు. ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు, ఎంపిడిఓ లకి 9, మున్సిపల్ కమిషనర్లకి 5, ఎంప్లాయి మెంట్ అధికారికి 5, మిగిలిన 17 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి ఎఫ్ ఒ సతీష్ కుమార్, డి పి ఒ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సి పి ఒ కిషన్, సంక్షేమ అధికారిదయానంద రాణి, శ్రీనివాస్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన వంతెన మార్గాన్ని పరిశీలించిన జీవన్ రెడ్డి

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూర్ , కండ్లపెల్లి మధ్య ప్రమాదకరంగా మారిన వంతెన మార్గాన్ని మాజీమంత్రి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తుంగూరు కండ్లపల్లి మధ్య రోడ్డు వంతెన నిర్మాణ సమయంలోనే ఎత్తు తగ్గించి కట్టాల్సిందని బ్రిడ్జ్ ఎత్తు కట్టిన ఆ లెవెల్ అప్రోచ్ రోడ్ వైశాల్యం మైంటైన్ చేయాలి, కానీ అప్రోచ్ రోడ్ విడ్త్ మెయింటెన్ చేయడం జరగలేదని అన్నారు. దాదాపు నాలుగు ఐదు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ హయాంలో రోల్ల వాగు బాండ్ రీచ్ అయింది ఆరోల్ల వాగు బాండ్ బ్రీచ్ అయినప్పుడు ఆ వరద తాకిడికి చర్లపల్లి నరసింహులపల్లి రోడ్డు కొట్టుకపోయింది తుంగూరు కండ్లపల్లి రోడ్డు కూడా కొట్టుకపోవడం జరిగింది. అప్పుడు మరమ్మత్తులు పూర్తిస్థాయిలో చేసిన బాగుంటుండె అని అప్పటి ప్రభుత్వం కొంత నిరక్ష్య ధోనితో బీడ్ చేసి పూర్తి స్థాయిలో నిర్మాణం చేయడానికి నిధుల కేటాయింపు చేయలేకపోవడం తాత్కాలికంగా గ్రామస్తులు బ్రిడ్జ్ ఫిల్లింగ్ చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు బ్రిడ్జ్ ఫిల్లింగ్ చేసిన మట్టి జారిపోయింది బ్రిడ్జ్ విత్ కనీసం 30 ఫీట్ల వెడల్పు ఉండాలి, అప్రోచ్ రోడ్ వేసినప్పుడు కనీసం 40 ఫీట్లు ఉండాలి కానీ ఇప్పుడు 20 ఇట్లు కూడా లేదు అందువలనే రోడ్డు స్లిప్పు అవుతుంది ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపైన అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని , నాలుగు వైపులా రిటైనింగ్



వాల్స్ కట్టాలి అప్రోచ్ రోడ్ విడ్త్ పెంచాలి సాధ్యమైనంత తొందరగా చేసి మరమ్మత్తులు చేపట్టాల్సిన ఆవిష్కృత ఉందని తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి సంబంధిత రోడ్డు భవనాల శాఖ దృష్టికి తీసుకెళ్లి మరమ్మత్తులు తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా మరమ్మత్తులు చేపట్టినప్పుడే భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పొల్సాని నవీన్ రావు,మాజి ఎంపీపీలు గుడిసె జితేందర్ యాదవ్, మసర్తి రమేష్, లక్ష్మణరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జోగి రెడ్డి, చెట్ల శేఖర్, యూత్ నాయకులు హర్షకోట బంటి, అంజి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## బట్టపెల్లిలో ఒర్రెను పరిశీలించిన
## మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగాపూర్ మండలంలోని బట్టపెల్లి గ్రామం చింతలపల్లె బతుకమ్మ ఒర్రె సోమవారం మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ఒర్రె కి గత ప్రభుత్వం లో 45లక్షలు నిధులు మంజూరు చేయగా ఇప్పటివరకు అక్కడ పనులు చేపట్టకపోగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసం పని చేస్తున్న అన్న వారు దీనిపై స్పందన ఏంటి...? అని అన్నారు అనంతరం సారంగాపూర్ నుండి బట్టపెల్లి ఎస్సీ కాలనీ రోడ్డు చాలా అధ్వానంగా ఉందని వాహనాలు వెళ్ళే పరిస్థితి లేదని దాన్ని కూడా వెంటనే మరమ్మత్తులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాగి సత్యం రావు బీర్పూర్ మండల అధ్యక్షులు నేరెళ్ల సుమన్ గౌడ్ మాజీ జడ్పీటీసీ సభ్యులు కొలుముల రమణ, మాజీ సర్పంచ్ లు బైరి మల్లేశం, గుర్రం స్వామి,నందం,శాంతమ్మ, ప్రేమానందం,గుర్రం రవి,రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### అదనపు కలెక్టర్ బి. ఎస్. లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని అదనపు కలెక్టర్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి ఎస్ లత మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని సర్వాయి పాపన్న కూలదోసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసి బహుజనులకు రాజ్యాధికారం కావాలని రాజకీయ చైతన్యాన్ని పరిచయం చేశాడన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటా శ్రీ లలిత సహస్రనామ పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం అరవిందనగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వారి అధ్వర్యంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఈరోజు 25 రోజు అనుగంటి సామ్రాట్, సరిత గార్ల గృహంలో వైభవంగా, సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణం, ఆహ్లాదకరమైన వాతావరణంలో,ఘనంగా జరిగింది భక్తులు, మాతలు భజన పరులు, సామ్రాట్ బందు మిత్రులు, పాల్గొన్నారు. అతిథులందరికీ చక్కని అల్పాహారం ఏర్పాటు చేశారని, గాయకులు వినసొంపైన భజనలు చెప్పారని ఈనాటి కార్యక్రమంలో ముఖ్య కార్యక్రమ నిర్వాహకులు, గుడికందుల శ్రీనివాసు, బోనగిరి శ్రీనివాస్ ఆలయ కార్యవర్గ సభ్యులు, భక్తులు, మాతలు, తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పాఠశాలల వాలీబాల్ పోటీలకు
## చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని శ్రీనైన ఎంపిక

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా అరవింద్ నగర్ చైతన్య టెక్నో స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థిని కొండపలుకుల శ్రీనైన రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, విద్యాపీట్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-15 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - చైతన్య టెక్నో స్కూల్ నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని, భవిష్యత్తులో జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. గతంలో ఇదే పాఠశాల నుండి శ్రీనైన వివిధ స్థాయిలలో రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో విజయాలు సాధించారు. గత సంవత్సరం చత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నందన్‌గాంలో నిర్వహించిన జాతీయస్థాయి పాఠశాలల అండర్14 బాస్కెట్బాల్ పోటీల్లో కూడా పాల్గొన్నారు. వివిధ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెస్తున్న శ్రీనైనను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ సచిన్, జి.ఎం ఎం. రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, తరగతి బాధ్యులు జీజో, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సహస్ర లింగాల దేవాలయంలో
## అన్న పూజా కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలాస సహస్ర లింగ దేవాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం రోజున ఆలయ వ్యవస్థాపకులు చైర్మన్ నలమాస గంగాధర్ ఆధ్వర్యంలో అన్న పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు వేద బ్రాహ్మణులచే భక్తులను ఆశీర్వదించడం జరిగింది అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## గొప్ప వారి సేవలు స్మరించుకోవాలి

-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి శుభాకాంక్షలు
-ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు గొల్లపల్లి రోడ్డు చౌరస్తా లో జయంతి వేడుకలో పాల్గొని పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ...గొప్ప వారి సేవలు స్మరించుకోవడం ద్వారా నేటి యువకులకు వారి ఆశయాలు,వారి జీవనం ఆదర్శంగా ఉంటాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుందని ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద సైతం కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ అమలుకు ధర్నా కార్యక్రమం చేపట్టిందని అన్నారు గౌరవ ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కూడా గౌడ కులవృత్తి రక్షణకై కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఇది ఒక గొప్ప కార్యక్రమం అన్నారు.గొల్లపెల్లి చౌరస్తాకు సర్వాయి పాపన్న చౌరస్తా నామకరణం చేయడం జరిగిందని అన్నారు అన్ని వర్గాల అభ్యున్నతికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు,మాజీ లైబ్రరీ చైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్,ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,గౌడ సంఘం సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలానికి చెందిన గుర్రం నర్సయ్య తల్లి గుర్రం భూమవ్వ, రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన నారెడ్డి పద్మాకర్ రెడ్డి తల్లి వరలక్ష్మి, గుడిసె నర్సయ్య తల్లి దేవమ్మ గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా మృతుల కుటుంబాలను సోమవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ పరామర్శించారు. వారి వెంట మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, మండల నాయకులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన విషయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పాపన్ననాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ, నిర్దేశం చేశారని అన్నారు. సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ల శ్రీనివాస్ గౌడ్, బిసి సంఘం నాయకుడు శ్రీధర్, నేరుమట్ల మల్లేశం పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం ఇవ్వాలి

## -జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన భూ నిర్వాసితులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త



మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల పరిధిలోని గుండ్లపల్లి నుండి ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు చేపట్టనున్న రెండు వరసలరహదారిలో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులందరికీ నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం రోజున ఆ ప్రాంత భూ నిర్వాసితులు కరీంనగర్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి వినతి కి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా రెండు వరసల రహదారి నిర్మాణంలో వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతులందరికీ నష్టపరిహారం చెల్లించకుండా, ఏలాంటినోటీసులు ఇవ్వకుండా, వేసిన పంటను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తూ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నారన్నారని ఈ విషయంపై గతంలో సంబంధిత అధికారులకు రాత పూర్వకంగా కూడా ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని మరియు హైకోర్టులో ఈ విషయంపై కేసు వేయడం జరిగిందని తెలిపారు. దీనికి కోర్టు మూడు వారాల గడువులోపు రైతుల సమస్య పరిష్కరించాలని ఆదేశాలు, ఆర్డర్స్ కూడా ఇచ్చిందన్నారు. కానీ కోర్టు ఆర్డర్స్ కూడా లెక్కచేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ రహదారి నిర్మాణ పనులను చేపడుతున్నారని. మాదాపూర్, ఖాసింపేట గ్రామాల పలువురు రైతులు జిల్లా కలెక్టరు ను కలిసి వారి గోడును వెళ్ళబోసుకున్నట్లు తెలిపారు.

# ప్రజావాణికి 265 దరఖాస్తులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 265 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఆన్లైన్లోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరిం చాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ పాల్గొన్నారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ భవనాల పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను అవసరమైన వివిధ శాఖలకు కేటాయిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంపై విస్తృత అవగాహన కల్పించాలని మెప్మా, డీఆర్డీఓ అధికారులకు సూచించారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయం కేంద్రాలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

# విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన 'రసమయి'

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి హర్షవర్ధన్ అనే విద్యార్థి ఇటీవల ఆటో ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం పరామర్శించారు. ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హర్షవర్ధన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. చిన్న వయసులో కుమారుడిని కోల్పోవడం బాధాకరమని, దేవుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, పాశం అశోక్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, సుధాగోని శ్రవణ్ కుమార్, మాచర్ల నర్సయ్య, నాంపల్లి చంద్రమౌళి, కెమెరా సంపత్, నాంపల్లి సాయి, సుధాగోని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంస

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినిలు స్నేహిత కార్యక్రమంలో భాగంగా గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ రెస్పాండింగ్ డాల్ ప్రాజెక్టును అటల్ టింకరింగ్ ల్యాబ్లో రూపొందించారు. సోమవారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముందు ఈ ప్రాజెక్టును ప్రదర్శించగా వారు కొన్ని మార్పులను సూచిస్తూ మార్గదర్శనం చేశారు. ప్రాజెక్టులో ముఖ్యంగా వాయిస్ రికార్డింగ్ ద్వారా గుడ్ టచ్ బాడ్ టచ్ కు సంబంధించిన విషయాలన్నింటినీ నిక్షిప్తం చేయాలని, బ్యాడ్ టచ్ చేసిన వారి వివరాలను నమోదు చేసుకునే విధంగా రూపొందించాలని సూచించారు. పాఠశాలలోని బాలురందరూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రాజెక్టును రూపొందించిన జే వైష్ణవి, పి అను శ్రీ, గైడ్ టీచర్లు ఎన్. కొండల్ రెడ్డి, పీజీటీ, వి. ముక్తి ప్రసాద్ పీజీటీ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ హర్జీత్ కౌర్ ను కలెక్టర్ ప్రశంసించారు.



కరీంనగర్ వార్త

# యుఎస్ఏ దంపతులకు శిశువు దత్తత

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 3 సంవత్సరాల పాపను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా యూఎస్ఏ కు చెందిన దంపతులకు దత్తత ఇచ్చారు. వారికి ఇదివరకే బాబు జన్మించగా ఆడ శిశువు దత్తత కోసం దరఖాస్తు చేసుకున్నారు. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు నిబంధనల ప్రకారం విచారించి ఆడ శిశువును దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్ పాల్గొన్నారు.

# భగవతిలో జన్మాష్టమి వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



శ్రావణమాసం బహుళ అష్టమి సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం కరీంనగర్‌భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మన్ బి.రమణా రావు దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. చిన్నారులందరూ కృష్ణుడు, గోపికలు, బలరాముడి వేషధారణతో అందరినీ అలరింపచేశారు. పాఠశాల ఛైర్మన్ బి.రమణా రావు మాట్లాడుతూ శ్రీకృష్ణ జననం ధర్మ పరిరక్షణ, దుష్ట శిక్షణ కోసం జరిగిందన్నారు. విద్యార్థులు పండగల గొప్పతనం, వాటి వెనక ఉన్న సంస్కృతీ, సాంప్రదాయాలను తెలుసుకుంటూ వాటిని భావితరాలకు అందించాలని తెలియచేశారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

మానకొండూరు, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చెంజర్ల, కొండపలకల, మానకొండూరు మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలను గౌడ సంఘ నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బడుగులను ఐక్యం చేసి, ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ పాపన్నను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని పోరాటం చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్, గోపగోని నవీన్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నేతలు రంగు సంపత్ గౌడ్, కత్తి ప్రభాకర్ గౌడ్, బుర్ర లక్ష్మణ్, బుర్ర శ్యామ్, శ్రీనివాస్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కత్తి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీకి.. ఆళ్లపాళ్ల లేదు..

**పత్తాలేని బస్సుల కోసం.. ప్రయాణికుల పడిగాపులు..**
**హుజురాబాద్-జమ్మికుంట రూట్‌లో.. 8బస్సులకు బదులు.. 5బస్సులే తిరుగుతున్నాయి..**
**పాలకులకు పట్టదు.. అధికారులకు గిట్టదు..**
**సతమతమవుతున్న ప్రయాణికులు..**



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థలో ఆ ఆర్టీసీ డిపోలో రూట్‌లకు తగ్గ బస్సుల సంఖ్య లేకున్న.. ఆశమాషీ డిపో కాదు.. ఆర్థికంగా రాబట్టడంలో నిన్న గాక.. మొన్న రాఖీ పండుగ నాడు రాష్ట్రంలోని రెండోవ స్థానంలో డబ్బు సంపాదించిన డిపో ఉందంటే.. అది కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ ఆర్టీసీ డిపో. పేరు గొప్ప.. ప్రయాణికులకు సేవలందించడంలో సమయపాలనలో బస్సులు నడపడంలో ఉత్త దిబ్బ అని ప్రయాణికులు ఆర్టీసీపై దుమ్మెతి పోస్తున్నారు. సోమవారం జమ్మికుంట-హుజురాబాద్ 14కిలోమీటర్ల దూరంలో నిత్యం అప్ ఆండ్ డన్‌లో 8బస్సులు ఒక్కొక్క బస్సు 14ట్రిప్పుల చొప్పున 112 ట్రిప్పులు ప్రయాణికులను జారవేయాలి. అలాంటిది ఈ రూట్‌లో పొట్టి బస్సులు పాడై.. ఇనుప సామాన్‌కు అమ్ముకున్నప్పటి నుండి ప్రయాణి కులకు బస్సుల ప్రయాణం నరకయాతనంగా మారింది. 8బస్సులు నడవల్సిన ఈ రూట్‌లో 5 బస్సులు మాత్రమే నడిపిస్తుండడంతో ఆళ్లపాళ్ల లేని (సమయపాలన లేని) ప్రయాణికులకు సరిపడ బస్సులు లేక.. బస్సుల కోసం ప్రయాణి కులు సోమవారం జమ్మికుంట, హుజురాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లలో పడిగాపులు గాసారు. ఒక్కొక్క బస్సులో 80-100 మందికి పైగా ప్రయాణికులు ఎక్కిన ముసురుకురుస్తున్న ప్రయాణికుల రాకపోకలు తగ్గలేదు. సరైన సంఖ్యలో బస్సులు లేక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు ఆర్టీసీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్కడ ఉన్న ఆర్టీసీ సిబ్బందిని పలువురు ప్రయాణికులు ప్రశ్నించడంతో మా చేతిలో ఏమి లేదు.. పై అధికారులను మీరు అడగాలి.. ఈ రూట్‌లో నడిచే మరికొన్ని బస్సులను హుజురాబాద్ నుండి కరీంనగర్, హన్మకొంట రూట్‌లకు మళ్లించి బస్సులు నడపడం వల్ల ఇక్కడ బస్సుల కొరత ఏర్పడిందని, దీనిపై ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టుగా బస్సులు లేకపోవడం మా తప్పు కాదని వారు దాటవేసారు. హుజురాబాద్, జమ్మికుంట రూట్‌లో నడిచే బస్సులలో డ్రైవర్, కండక్టర్ ఒకరే కావడంతో బస్సు ఎక్కే ప్రతి ప్రయాణికుని టికెట్‌పై పొట్టి బస్సు అయితే డ్రైవర్‌కు టికెట్‌కు 50పైసలు పారితోషకం, పొడుగు బస్సు అయితే ఒక టికెట్‌కు ఒక రూపాయి వారికి శ్రమ తగ్గ పారితోషకం ఇస్తుండడంతో ఆ బస్సు డ్రైవర్లు ఎంత మంది ప్రయాణికులు ఎక్కిన బస్సును పట్టుకుని వేలాడిన, బస్సులలో ప్రయాణికులను కుక్కి.. కుక్కి లోనికి నెటుతుండడంతో ప్రయాణికులు సతమతమవుతున్నారని, ఒక్కొక్క టికెట్‌కు 30రూపాయలు వసూలు చేస్తున్నారని, నెలకు 26రోజులలో ఒక్కసారి బస్సులో సీట్లలో కూర్చున్న పాపాన పోలేదని ప్రయాణికులు ప్రభాతవార్తతో ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలోనే పెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట సెంటర్ నుండి రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు ఒక్క సూపర్ లక్సరీ బస్సు లేకపోవడం ఈ ప్రాంత నాయకులకు, ప్రజల సమస్యలు పట్టవు.. ఆర్టీసీ అధికారులకు గిట్టకపోవడంతో ప్రతినిత్యం వందలాది మంది ప్రయాణికులు హుజురాబాద్ నుండి అటు హన్మకొండ మీదుగా, ఇటు కరీంనగర్ మీదుగా హైద్రాబాద్‌కు అనేక అవసరాల కోసం ప్రయాణిస్తుంటారు. ఎన్ని సార్లు ఈ ప్రాంత ప్రజలు మొరపెట్టుకున్న హైద్రాబాద్‌కు బస్సు వేసిన పాపన పోలేదు. గతంలో 40 సంవత్సరాల పాటు రోజుకు మూడు నడిచిన హైద్రాబాద్ బస్సులు ఇప్పుడు నిలుపుదల చేసారో..? ప్రజలను ఓట్లు అడిగి, వారి ఓట్లతో అధికారంలోకి వస్తున్న ప్రజాప్రతినిధులు ఆత్మవలోకనం చేసుకోవల్సిన అవసరం ఎంతైన ఉంది.

### ఒకనాడు 100బస్సులు.. ఈరోజు 67బస్సులు.. ఇది మన దీనస్థితి

హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో ఒకనాడు 30బస్సులతో డిపో ప్రారంభమై, ప్రయాణికుల సౌకర్యార్థం అనేక రూట్‌లను ఏర్పాటు చేసుకుని, వంద బస్సులు సమకూర్చుకుని, హైద్రాబాద్, నిజమాబాద్, భద్రాచలంలాంటి సుదూర ప్రాంతాలకు నడిచిన హుజురాబాద్ డిపో బస్సులు. ఇప్పుడు అరకోరగా చాలిచాలని 67 బస్సులతో హుజురాబాద్ ఆర్టీసీ డిపో సంసారం సాగదీస్తుంది. 47 ఆర్టీసీ బస్సులు 20ప్రైవేట్ (హైర్ పర్చేస్) బస్సులు 67బస్సులతో కాలం గడుపుతుంది. ఈ డిపోకు ఏ నాడు కొత్త బస్సు వచ్చిన పాపన పోలేదు. ఎక్కడో డిపోలో నడిచిన బస్సులను ఈ డిపోకు తీసుకువచ్చి, మనుగడ కొనసాగిస్తున్నారని ప్రయాణికులు బాహటంగా తేగేసి చెబుతున్నారు. డిపోలోని అన్ని విభాగాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని ఆర్టీసీ వారు చెబుతున్నారు. హుజురాబాద్ డిపో నుండి మూడు సూపర్ లక్సరీ ఎక్స్‌ప్రెస్‌లు నడుస్తుండగా, మిగత సగం ఆయుష్య నిండిన బస్సులన్ని, ఎక్స్‌ప్రెస్ బస్సులుగా పేరు బోర్డులు పెట్టుకుని, కాలన్ని వెల్లదీస్తున్నాయి. ఒక గ్రామల్లో తిరిగే పల్లె వెలుగు బస్సులు మాత్రమే ఆర్టినరీ బస్సులుగా చలమాణి అవుతున్నాయి. ఈ డిపోకు ఈ రోజు వరకు ఒక్క ఎలక్ట్రిక్ బస్సు వచ్చిన పాపాన పోలేదని, రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు వస్తాయా.. రావా..? అన్న ఆశలు కూడా లేవంటున్నారు. ఉన్న మూడు సూపర్ లక్సరీ బస్సుల నుండి అప్పడప్పుడు అందులో నుండే ఎదో ఒక బస్సును స్పెషల్ పాకేజీ తీర్థయాత్రలకు నడిపిస్తున్నారు. ఇప్పటికైన హుజురాబాద్ డిపోకు 50 సంవత్సరాలుగా ఆదాయంలో వంద ఊర్ల కూడలికి కేంద్ర బిందువుగా ఉన్న జమ్మికుంటలో రూట్‌లో అధికారులు సరపడి బస్సులు నడపాలని జమ్మికుంట నుండి హైద్రాబాద్‌కు రోజుకు ఒకటైన సూపర్ లక్సరీ బస్సు నడపాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### డిపో మేనేజర్ రవీంద్రనాథ్ వివరణ..

హుజురాబాద్ డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్‌ను హుజురాబాద్, జమ్మికుంట రూట్‌లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభతావార్త ఆయన దృష్టికి తీసుకుపోగా, మేనేజర్ ఈ విధంగా స్పందించారు. పొట్టి బస్సులు వాటి కాలపరిమితి ముగియడంతో వాటిని గ్యారెజీని పంపించాక, వాటి స్థానంలో పొడుగు బస్సులను వేయడం జరిగిందని, హుజురాబాద్‌లో ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉన్నప్పుడు తప్పనిసరి పరిస్థితు లలో కరీంనగర్- హన్మకొండ ప్రాంతాలకు ఒకటి లేదా రెండు వేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సుల సమయపాలన లేదంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారని డిఎం దృష్టికి తీసుకుపోగా, టైం టేబుల్ పాటిస్తున్నామన్నారు. గత వారం రోజులుగా రాఖీ పండుగ మొదలుకుని ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రూట్‌లలో ప్రయాణి కుల రద్దీ ఉందని, జమ్మికుంట, హుజురాబద్ మధ్యన బస్సుకొరత లేకుండా చూస్తామని 8బస్సులు యదావిధిగా నడుపుతామని డిఎం రవీంద్రనాథ్ అన్నారు. మరిన్ని బస్సులు డిపోకు రావడం కోసం పై అధికారులతో ప్రయత్నాలు చేస్తున్నామని హుజురాబాద్ డిపో పరిధిలో ఎక్కడ బస్సుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని డిఎం రవీంద్రనాథ్ తెలిపారు.

# చెల్పూర్ పిహెచ్‌సిని.. ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌వో..

**రికార్డుల పరిశీలన.. సమయపాలనపై ఆగ్రహం..**

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** ఆసలే వర్షకాలం ఆపై సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు 24గంటలు సమయపాలన పాటించి, సకాలంలో వైద్యం అందించడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని కరీంనగర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆయన వెంట హుజురాబాద్ డిప్యూటి డిఎం ఆండ్ హెచ్‌వో డాక్టర్ చందు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా డిఎం ఆండ్ హెచ్‌వో వెంకటరమణ ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది వివరాలు వారు వచ్చి పోతున్న సమయపాలన, రోజుకు ఎంత మంది వైద్యులు ఆసుపత్రికి వస్తుపోతున్నారు. అన్న వివరాలు జిల్లా అధికారి సునిశితంగా పరిశీలించారు. ఆసుపత్రి రికార్డులను ఆప్‌డేట్‌గా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి వైద్య సిబ్బందితో, జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన అధేశించారు. ఆసుపత్రిలో ఉన్న మందుల నిల్వలను అడిగి తెలుసుకుని, లేని వాటి గురించి ఆయన సమకూర్చుకోవాలని వివరించారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో శాఖపరంగా చర్యలు తప్పవన్నారు. గ్రామం నుండి సమయపాలనపై ఇప్పటికి పలు ఫిర్యాదులు అందినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ మధు, హెచ్‌ఈవో విజేందర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం పలువురు సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు ఉన్నారు.






## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. విజేత రెడ్డి 100 మంది రోగులకు ఛాతి సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు, ఛాతి ఎక్స్ రే, స్పైరోమెట్రీ, ఈసీజీ లాంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. విజేత రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు ఎస్. విజేత రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ పి. కిరణ్ గౌడ్, తిప్పని హేమంత్ గౌడ్, హాస్పటల్ సిబ్బంది వినీత్, సంపత్ రావు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పాపన్న జయంతి ఉత్సవాలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్ హాజరుకాగా పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు. పాపన్న స్ఫూర్తి అందరికి ఆదర్శనీయమని ఆయన తెలిపారు. సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న భూస్వాములు, దొరలు గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే ఒక రాజ్యాన్ని స్థాపించి 12,000 సైన్యంతో మొగల్ సామ్రాజ్యం పై పోరాడి గోల్కొండ కోటను ఏలిన దీరుడుగా చరిత్రకెక్కిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు బలరాం కుమారి, స్పందన విద్యా కమిటి చైర్మన్ గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రస్తుతం జరుగుతున్న అక్రమ రవాణా పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ రవాణా యూనిట్ ఇంచార్జి ఎస్ఐ సురేందర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని, మండలంలో ఏహెచ్టియు మానవులను అక్రమంగా తరలించడం గురించి, సెక్సువల్ హరస్ మెంట్, భిక్షాటన చేయించడం, పిల్లలతో లేబర్ పనులు చేయించడం, అవయవాల దోపిడి, చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదస్సులో కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాధవ్, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్ రెడ్డి, ఏహెచ్టియు సిబ్బంది ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

# గతం కంటే 6 వేల మెట్రిక్ టన్నుల అధికంగా యూరియా రైతులకు సరఫరా

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గతం కంటే 6 వేల మెట్రిక్ టన్నుల అధికంగా యూరియా రైతులకు సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎస్‌సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాలపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని , రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి వస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెప్పుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్రా లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళ్తుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్దిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని , మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతి న్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం కేంద్రంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలను గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఆధ్వర్యంలో వివిధ కులాల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ కాబోయే చైర్మన్ చీకట్ల మొండయ్య,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ , మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి,సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి, బొంగుని శ్రీనివాస్, గౌడ సంఘం జిల్లా నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,బైరి రవి గౌడ్ , సర్వాయి పాపన్న ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జాగిరి అంజి గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సిరిసేట్టి రాహుల్ గౌడ్,చొప్పరి రాజయ్య,పెరిక సంఘం అధ్యక్షులు కానిగంటి ఎర్ర శంకరయ్య, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు పర్వ రమేష్ ,దళిత సంఘం అధ్యక్షులు మాట్ల కుమార్, కొండ్ర లక్ష్మణ్, ఐలు స్వామి గౌడ్, మార్క సతీష్, చింతల పరశురాం,ముంజల మహేందర్, కొండ్ర లక్ష్మణ్, రేగుల సదానందం, రాచర్ల రమేష్, రాచర్ల ఓదెలు, మెరుగు సారంగం, తీర్థాల కుమారస్వామి, ముంజల మధు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్వాయి పాపన్న ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జాగిరి అంజి గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న సామాన్య గీతా కార్మిక కుటుంబంలో పుట్టి 22 రాజ్యాలను జయించి చివరకు గోల్కొండ కోటను రాజధానిగా చేసుకుని ఏలిన చక్రవర్తిగా కీర్తింపబడ్డాడు.తన చరిత్రను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేయడం హర్షనీయమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం సర్దార్ సార్వాయి పాపన్న 375వ జయంతి కార్యక్రమాన్ని మాజీ వార్డు సభ్యులు,గౌడ సంఘాల నాయకుడు తీగల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ లో పాపన్న యొక్క పోరాట పటిమను బహుజన అధికారం కోసం ప్రాణాలు అర్పించిన విధానాన్ని గుర్తు చేసుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు చేసి తెలంగాణ లో పాపన్న జయంతిని అధికారికంగా ప్రభుత్వాలు నిర్వహించేలా పోరాటం చేయడం జరిగింది.ఆ పోరాట ఫలితంగా ఈ రోజు అధికారికంగా పాపన్న జయంతిని ప్రకటించినప్పటికి తెలంగాణ లో ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా అధికారులు,ప్రజా ప్రతినిధులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిం చట్లేదు. ఎందుకు నిర్వహించట్లేదని అధికారులను ప్రశ్నించగా కలెక్టర్ నుండి మాకు ఎలాంటి సర్కులర్ రాలేదని సమాధానం ఇస్తున్నారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాలు,గౌడ సంఘాల తరపున పాపన్న,శివాజీ సమకాలికుడు అయినప్పటికి బహుజన అధికారం కోసం పోరాటం చేసి ఆ ఫలితాన్ని బహుజనులకు ప్రపంచానికి చూపి వీర మరణం పొందినటువంటి ధీరుడు పాపన్న గౌడ్ ఈయన బహుజనుడు అయినా కారణం చేతనే తెలంగాణ ప్రభుత్వాలు ఈయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ఇప్పటివరకు చేర్చలేదు. ఇప్పటికన్నా ఈయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చిన ట్లయితే బావితరాలకు పోరాట పటిమ అలవడుదని తెలియజేస్తూ ఈ జయంతి కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు నిర్వహించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పోరాటం మళ్ళీ మొదటికి వస్తదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పనుగట్ల కనుకయ్య,అమరగాని లింగయ్య, గుండు నరేష్, బుర్ర మహేష్, గడ్డమిది మహేష్,వనుగట్ల శ్రీనివాస్,మల్యాపురం సత్తయ్య, రంగు రాజ్ కుమార్,గుండు సాగర్, పల్లె శ్రీనివాస్,బత్తిని జంపయ్య, గడ్డమిది శ్రీనివాస్,బొంగాని ధర్మయ్య,గుండు మొగిలి,నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర, ముఖ్య అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని, ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు. ఔరంగ జేబ్ ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి నుంచి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సి అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ్, మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్, గౌడ సంఘాల నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్, జాగిరి అంజి గౌడ్, పడాల సతీష్ గౌడ్, మూల మల్లేశం గౌడ్,బొబ్బిలి రాజమౌళి గౌడ్, కొండ సుజాత గౌడ్, బిసి నాయకులు తాడూరి శ్రీమాన్, నరేంద్ర, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఆయుర్వేద వైద్య శిబిరం


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

మాతా రిసెర్చ్ ఇన్స్ టూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో రేపు కాలనీలోని సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారని, కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిబిరంను వినియోగించుకోవాలని సూచించారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కు చెందిన మహిళ రైతు సంత లక్ష్మి ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను సోమవారం కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ లు వేరువేరుగా వచ్చి పరామర్శించారు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు సామల దేవరాజ్, గుర్రం మల్లేశం గౌడ్, సంత మోహన్ రెడ్డి, కాటిపల్లి స్వామి రెడ్డి ,వంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు, ఇద్దరు మాజీల అపూర్వ కలయి! కాగా,మృతురాలి కుటుంబాన్ని పరామర్శించేదుకు ముందుగా వచ్చిన కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తిరిగి వెళ్లే క్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ కు చెందిన సుంకే రవిశంకర్ లు అనూహ్యంగా ఎదురెదురుగాకలవడంతో వీరిద్దరూ మర్యాదపూర్వకంగా షేక్ హ్యాండ్ చేసుకున్నారు, ఇరువురి పార్టీలు వేరైనా వీరిద్దరి కలయిక అక్కడ అందర్నీ ఆశ్చర్యపరిచింది, మీరూ, మీకున్న రాజకీయ అనుభవాలను స్ఫూర్తిగా తీసుకుంటామని రవిశంకర్ జీవన్ రెడ్డితో అన్నారు, తాను ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నప్పుడు కూడా మిమ్మల్ని కలిసి



అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి దృష్టికి ఉపాధ్యాయ సమస్యలను తీసుకెళ్లడంలో మీ పాత్ర ఎంతో ఉందని ఈ సందర్భంగా రవిశంకర్ కొని యాడారు, ఎన్నో సందర్భాల్లో మీ అనుభవాలను స్ఫూర్తిగా తీసుకుంటున్నామని కూడా రవిశంకర్ అనడంతో జీవన్ రెడ్డి ఆల్ ది బెస్ట్ అన్నారు, కొద్దిసేపు వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణ పట్ల ఇటు కాంగ్రెస్ అటు టిఆర్ఎస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు,

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడు తెలంగాణ అందించిన సేవలను కొనియాడారు మహనీయుని విగ్రహం కు సోమవారం ట్యాంక్ బండ్ పై భూమి పూజ చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ తోట కోటేష్, గౌడ సంఘం నాయకులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, చొక్కాల తిరుపతి,గుడాల శ్రీనివాస్ గౌడ్, పెరుమండ్ల వెంకట్రాజం, వంజాల శ్రీనివాస్, కైరి రామక్రిష్ణ,బత్తినీ కనకయ్య,బత్తినీ సతీష్, వంజాల నిరంజన్,నాగరాజు,సాగర్, రాజు,రమేష్, కనకయ్య,పరిశరాములు, కనిక్ గౌడ సంఘం సబ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు మైక్రోస్కోప్ వితరణ

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థుల సౌకర్యార్థం రుక్మాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కూర్మాచలం ఆంజనేయులు( అంజయ్య) రిటైర్డ్ టీచర్ జ్ఞాపకార్థం వారి మనుమడు కూర్మాచలం మనోజ్ ప్రభాకర్ 5 000 రూపాయల విలువ గల మైక్రోస్కోప్ ఉన్నత పాఠశాలకు వితరణగా అందజేశారు ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు పాఠశాల సిబ్బంది మనోజ్ ప్రభాకర్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి సముద్రాల అంజయ్య సంగనభట్ల సురేందర్ మాధవరపు శారద బండపల్లి మల్లికార్జున్ సుంకే ఉమాదేవి జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ సి ఆర్ పి లు సురేందర్ రమేష్ లు పాల్గొన్నారు

# సిపిఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న మహా ధర్నా

మల్యాల, ప్రభాతవార్త

సిపిఎస్ రద్దు కోసం వచ్చే సెప్టెంబర్ 1న చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి విజయవంతం చేయాలని పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అబ్దుల్ జమీల్ కోరారు, సోమవారం మల్యాల మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి మహా ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, పింఛన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని చేపట్టిన ఈ మహా ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ రద్దు చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో సంఘం నాయకులు, ప్రశాంత్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, గంగాధర్ ,సత్యనారాయణ రెడ్డి ,మండల విద్యాధికారి జయసింహారావు ,కాంప్లెక్స్ హెచ్ఎం లు అనుపమ, అబ్దుల్ కరీం పాల్గొన్నారు,

# ఛాయా చిత్రాలకు జీవం పోసే ఉత్తమ ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్

నాలుగు దశాబ్దాలుగా ఫోటోగ్రఫీలో అద్భుతాలు ఆయనకే సొంతం

నేడు ఛాయాచిత్ర దినోత్సవం



**మల్యాల, ప్రభాతవార్త** ప్రకృతి దృశ్యాలు, పల్లెటూరి జీవనశైలి, మొదలుకొని మోడలింగ్ రంగంలో కూడా తన అద్భుతమైన కళాత్మక శక్తితో కెమెరాలో బంధించిన ఎన్నో పిక్టోరియల్ ,చిత్రాలు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలలో ఎంపికై ఎన్నో అవార్డులు సాధించిన ఘనత మల్యాల మండల కేంద్రానికి చెందిన మండలోజు శ్రీనివాస్ కే దక్కుతుంది, మామూలు ఫోటోగ్రాఫర్ గా జీవితాన్ని ఆరంభించిన శ్రీనివాస్ మల్యాల లో ఫోటో స్టూడియో నెలకొల్పి వృత్తిని ఆరాధించడమే కాకుండా మరోవైపు తన కెమెరాతో ఫోటోగ్రఫీ లో ఎన్నో అద్భుతాలను సాధించి, ఫోటోగ్రఫీ రంగంలోనే ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా ఎదిగాడు, గత నాలుగు దశాబ్దాలుగా ఆలూ పెరుగని శ్రీనివాస్ అపురూపమైన ఛాయాచిత్రాలను ఆయన తీసిన చిత్రాలు జీవం పోసే విధంగా తీయడం అద్భుతమైన ఫోటోగ్రఫీ ఆయనకే సొంతం, ఆర్ట్ ఫోటో తీయడంలో ఆయన ప్రతిభకు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో జరిగిన ఫోటోగ్రఫీ పోటీలలో కూడా పలుసార్లు అవార్డులు సాధించారు,అరకు లోయలో అందాలు జీవన స్థితిగతులపై ఆయన సృజనాత్మకంగా తీసిన ఛాయాచిత్రాలు తన ప్రతిభకు పట్టం కట్టాయి, శ్రీనివాస్ అద్భుతమైన ఫోటోగ్రాఫర్ గా పలు అవార్డుల తో పాటు గోల్డ్ మెడల్, సిల్వర్, కాంస్య పత కాలు పొందగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో పాటు ఎంతోమంది ప్రజాప్రతినిధులు కూడా శ్రీనివాస్ ను సన్మానించి ప్రశంసించారు,


# కొర్కల్ లో ఎల్లమ్మ, పెద్దమ్మ దేవాలయాల్లో చోరి

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కొర్కల్ గ్రామ శివారులో గల ఎల్లమ్మ, పెద్దమ్మ దేవాలయాల్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పై రెండు గుడులలో రెండున్నర తులాల బంగారం, 59 తులాల వెండి ఆభరణాలను దొంగిలించుకెళ్లారని అదే గ్రామానికి చెందిన పూదరి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి సోమవారం తెలిపారు.

# చొప్పదండి వార్త

## మల్యాలలో మండల స్థాయి బోధనోపకరణాల మేళ

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల స్థాయి పాఠశాల బోధనోపకరణాల మేళాను నిర్వహించారు, ఈ మేళా కార్యక్రమంలో మండలంలోని 32 ప్రాథమిక పాఠశాలలు 4 ప్రాథమికోన్నత పాఠశాలలో చెందిన ఉపాధ్యా యులు పాల్గొని, తాము తయారుచేసిన వివిధ విద్య బోధనోపకరణాలను ప్రదర్శించారు, అంతేకాకుండా ఆయా బోధనోపకరణాలవల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు, కాగా 10 పాఠశాలలకు చెందిన భోధన ఉపకరణాలను జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు అనుపమ, రాజ గోవింద్ రెడ్డి, కరీం, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మార్పీలు విద్యార్థులు పాల్గొన్నారు

## మల్యాలలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో స్థానిక గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోరాటయోధుడు , సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు, కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ తో పాటు సంఘం నాయకులు గీత కార్మికులు పాల్గొన్నారు,

## తెలంగాణ తొలి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్

**చొప్పదండి ప్రభాతవార్త,** బహుజన నాయకుడు బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించిన తొలితెలంగాణ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ అన్నారు ఈ మేరకు సర్దార్ పాపన్న గౌడ్375 వ జయంతి వేడుక సందర్భంగా పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు బోడిగే నంది గౌడ్ బొడిగే హన్మంతు,ముద్దం తిరుపతి, బందరవు అజయ్,గుర్రం రమేష్ ,మునిగల చందు,భైరగోని కిట్టు, మునిగల సుధాకర్,పెరుమండ్ల రవీందర్,పెరుమండ్ల వెంకట్రాములు,కందుల స్నైలాబ్,బోడిగే తిరుపతి,పొన్నం రాములు, పెరుమండ్ల తిరుపతి,తల్లపెల్లి శ్రీనివాస్, బొడిగె తిరుపతి,పొన్నం పర్శయ్య బొడిగే రాజు,గౌడ యువజన నాయకులు బోడిగె శ్రీనివాస్,బత్తిని ప్రశాంత్,పుదరి మధు, జాగిరి సాగర్,బోడిగే వెంకటేష్, బొడిగె అనిల్, బోడిగే మహేష్,నాయకులు కులస్తులు పాల్గొన్నారు

# వెన్ను చూపని వీరుడు సర్వాయి పాపన్న

- వేములవాడలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు
- నివాళి అర్పించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది



వేములవాడ, ప్రభాతవార్త.

వెన్ను చూపని వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని కోరుట్ల బస్టాండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బహుజనుల ఆకాంక్షకు అందరినీ కలుపుకొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారని అన్నారు. వారి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరూ సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ఆలోచనతో విగ్రహం ఏర్పాటు చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ హైదరాబాద్ నడి బొడ్డున విగ్రహానికి భూమి పూజ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి మార్గదర్శకత్వం ఉండేలా కుల గణన జరిగిందని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆనాడు సర్వాయి పాపన్న ఉద్యమించినట్టు ఈనాడు బహుజనులు కలుపుకొని రాజ్యాంగానికి లోబడి రిజర్వేషన్లు సాధించుకోవడానికి అందరూ ఐక్యంగా ఉన్నామని అన్నారు. సర్దార్ సరా ్వయి పాపన్న గౌడ్ ఒంటరిగా పోరాటం చేయలేదని, బహుజనులు అందరితో కలిసి ఉద్యమించారని, రాజ్యాధికారం వైపు పోయారని అన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

-ఉదయం నుండి పడిగాపులు -బస్తాలు తక్కువ రైతులు ఎక్కువ

ప్రభాతవార్త కొనరావుపేట:

కొనరావుపేట మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయం ముందు రైతులు ఉదయం నుండి బారులు తీరారు. సింగల్ విండో అధికారులు సోమవారం యూరియా పంపిణీ చేస్తామని ప్రకరణ చేయడంతో మండలంలోని కొండాపూర్ వెంకట్రావుపేట ఎగ్లాస్పూర్ శవంగలపల్లె కొనరావుపేట గ్రామాల చెందిన సుమారు 800 మంది రైతులు ఉదయం 5 గంటల నుండి ఆధార్ కార్డులతో లైన్ కట్టారు కానీ కార్యాలయంలో 440 బస్తాలు యూరియా ఉండగా 800 మంది రైతులు యూరియా కోసం కార్యాలయం ముందు ఆధార్ కార్డులతో వరుసగా నిలబడ్డారు కానీ యూరియా తక్కువ రైతులు ఎక్కువ ఉండడంతో మొదటి వరుసలో ఉన్న రైతులందరికీ యూరియా అందింది మిగతా రైతులు బస్తాలు లేక వెను తిరిగి వెళ్లారు ఇకనైనా ప్రభుత్వం వెంటనే రైతులందరికీ సరిపడే యూరియా అందించాలని



ఆయా గ్రామ రైతులు ప్రభుత్వాన్ని కోరారు

## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పించిన బిజెపి నేతలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ అహింసవాదం మాత్రమే కాకుండా సాయుధ పోరాటంతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన మహ నీయుడు నేతాజీ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా కృష్ణసామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, అందం నరసయ్య, బోనాల శివ, మల్లేశం, రేగుల శ్రీకాంత్, రేగుల రాజకుమార్, దేవరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పండగ సాయన్న విగ్రహానికి భూమి పూజ

చందుర్తి ఆగస్టు 18 ప్రభాతవార్త:

ముదిరాజ్ ల ఆరాధ్యుడు పండుగ సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చోక్కల రాము, విగ్రహ దాత ఎన్నారై మోతె బాబు అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని పాపన్న గౌడ్, పండగ సాయన్న విగ్రహానికి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు, విగ్రహం ఏర్పాటు కోసం ఎన్నారై మోతే బాబు ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్, పండగ సాయన్న సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య నాయకులు గోట్టే ప్రభాకర్, పులి సత్యం, నాగం కుమార్, మ్యాకల గణేష్, సిరికొండ శ్రీనివాస్, కత్తి తిరుపతి, దారం చంద్రం, పులి నారాయణ, బాణాల రవీందర్ రెడ్డి, వట్టిమల్ల రవి, పిట్టల బాబు, తుపాకుల రవి,మట్కాం దేవయ్య, పల్ల తిరుపతి, గామ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సర్దార్‌సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

చందుర్తి ఆగస్టు 18 ప్రభాతవార్త:

బహుజన రాజ్యాధికారానికి పోరాటం చేసిన పరాక్రమవంతుడు.. తెలంగాణ తొలి రాజు కులవ్యవస్థ, భూస్వామ్య దోపిడిపై గర్జించిన వీరుడు..



మొగలాయిల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడు..గెరిల్లా యుద్ధ వ్యూహాలతో మొఘలులను గజగజవణికించిన యోధుడు..బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషి చేసిన కృషీవలుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలను చందుర్తి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు, చందుర్తి మండల కేంద్రముతో పాటు ఎన్గల్, మరిగడ్డ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ఎన్గల్ గ్రామంలో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ నాయకులు పులి సత్యం, గొట్టే ప్రభాకర్, సిరికొండ శ్రీనివాస్, లింగంపల్లి సత్తయ్య,లాండే తిరుపతి, గడ్డం సత్తయ్య, జవ్వాజి రామస్వామి, మెరుపుల గంగాధర్, మెరుపుల రాజేశం, వెంగళి ఎల్లయ్య, బుర్ర రాములు, మెరుపుల రఘు,పులి వర్ధన్, మధుపాల్, వెంకటేశం, గడ్డం గంగాధర్, మెరుపుల రవి, దేవయ్య, కత్తి తిరుపతి గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 60వేల పైచిలుకు భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

# వేములవాడ వార్త

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

చందుర్తి ఆగస్టు 18 ప్రభాత వార్త:



చందుర్తి మండల కేంద్రంలో గౌడ సంఘం, స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చిత్రపటాలకు స్థానిక నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు, బహుజన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో పాలభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాలుగా అణచివేతకు గురవుతున్న సర్దార్ పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ నాయకులు గోట్టే ప్రభాకర్,పులి సత్యం,మ్యాకల గణేష్, మోతే బాబు, కత్తి తిరుపతి, చో క్కల రాము, తుపాకుల రవి, పిట్టల బాబు, బాణాల రవీందర్ రెడ్డి, వట్టి మల్ల రవి, నీరటి ప్రసాద్, ఈశ్వర్, పులి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

-మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని

రుద్రంగి ప్రభాతవార్త:

రాయితీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలని రుద్రంగి మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 202526 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులు, 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న, సూక్ష్మ రైతులకు 50శాతం, ఇతరకుల 40శాతం రాయితీతో బ్యాటరి స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్, కల్టివేటర్, డిస్క్ హోరో, బ్రష్ కట్టర్, సీడ్కం ఫర్టిలైజర్ వంటి వ్యవసాపరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ పరికరాలపై రాయితీ పొందడానికి అర్హత గల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్, మట్టి నమూనా పరీక్షలుచేసుకుని ఉండాలన్నారు. రైతులు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, పట్టా, బ్యాంక్ పాస్బుక్, ఆధార్జితో ఈ నెల25వ తేది లోపు వ్యవసాయ విస్తరణ అధికారులకుసమర్పించాలన్నారు.

## పాఠశాల గేటు ధ్వంసం

ప్రభాతవార్త కొనరావుపేట:



సరస్వతి నిలయంగా ఉన్న పాఠశాలలను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు అపహాసం చేస్తు న్నారు. పాఠశాల గేటును ధ్వంసం చేసిన. సంఘ టన కోనరావుపేట మండలం కోల నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేటును ధ్వంసం చేసి తాళం పగలగొట్టి పాఠశాల ఆవరణలో చిందర వందర చేశారు. పాఠశాలకు రెండు రోజులు సెలవు ఉండడంతో గుర్తు తెలవని వ్యక్తులు గేట్ల ధ్వంసం చేసి లోపలికి వెళ్లి పాఠశాల ఆవరణ అంతా చిదర వధురంగా చేశారు అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు .

# తెలంగాణకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నిత్యం రాజకీయాల గురించి మాట్లాడే కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు బిజెపి కేంద్రమంత్రులు, మిగతా బిజెపి ఎంపీలు తెలంగాణకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం చెందారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ సిఎల్‌పి మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు రెండు లక్షల 69 వేల మెట్రిక్ టన్నుల లోటు ఈరోజు వరకు తెలంగాణ రాష్ట్రానికి యూరియా ఉన్నది అంటే దానికి కారణం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమని అన్నారు. ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఎనిమిది లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు స్వదేశీ యూరియా నాలుగు లక్షల 34 వేల టన్నులు, దిగుమతి యూరియా మూడు లక్షల 96 మెట్రిక్ టన్నులు కాగా, స్వదేశీ యూరియాలో 327 వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈరోజు వరకు సరఫరా అయిందన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ లో 145 పని దినాల్లో కేవలం 78 రోజుల్లో ఉత్పత్తి జరగకపోవడంతోనే రాష్ట్రానికి తరపున కావాల్సిన యూరియా ఈరోజు వరకు కూడా సరఫరా కాలేదన్నారు. బయట నుండి రావలసిన యూరియా ఎక్కడెక్కడ ఉందో యూరియా రావడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహకారం రాష్ట్రానికి ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ఇక్కడి యూరియాను ఒక పద్ధతి ప్రకారంగా రాష్ట్రంలో ట్రాన్స్‌పోర్ట్ పెట్టి ఎక్కడ పక్కదారి పట్టకుండా ఏ రైతులకు కూడా ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ ఏదో రకంగా కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తుందన్నారు.

## నాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 27న బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్‌లైన్ ద్వారా అందించాలని తెలిపారు. ఆన్‌లైన్ లింక్‌ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు, చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పట్టణాలలో, గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని !!తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంల్కోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని, వెంటనే డయల్ 100కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సిపి తెలిపారు.

## రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన అవసరం లేదు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం సొసైటీ, ప్రైవేట్ దుకాణాలలో కలుపుకొని యూరియా నిలువలు రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి టి.ప్రత్యూష తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో ప్రస్తుత యూరియా నిల్వలు 65.16 టన్నుల యూరియా, డి ఏ పి10.35 మెట్రిక్ టన్నులు, ఎంఓపి27.65 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 42.75 టన్నులు ఉందని, రైతులు యూరియా కోసం ఏలాంటి ఆందోళన అవసరం లేదని తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక పాత జెండా చౌరస్తా వద్ద గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు, ఉద్యమ వీరుడు సర్వాయి పాపన్న నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేశారని ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేశారు. గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని పాలించి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పాలన చేశారని పేర్కొన్నారు. పలు కుల సంఘాల నాయకులు బిరుదు కృష్ణ, నిట్టూరి శ్రీనివాస్, ఎండి రఫీక్, సర్వాయి పాపన్న జయంతి వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్థ సంఘం నాయకులు వేగోళం అబ్బయ్య, తాళ్లపల్లి మనోజ్, పొన్నం తిరుపతి, అంతటి లచ్చయ్య, మంద శ్రీనివాస్, అంతటి సాగర్, కొయ్యడ వెంకటేష్, బత్తిని కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్ట్రక్చర్డ్ శిక్షణ తరగతులు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ ఏరియా ఎంవిటిసి ఆధ్వర్యంలో సింటార్స్‌లో ఫ్రంట్ లైన్ సూపర్‌వైజర్‌ల కోసం స్ట్రక్చర్డ్ ట్రెనింగ్ తరగతులు సోమవారం ప్రారంభం



అయ్యాయి. ముఖ్య అతిథిగా జీఎం బి.వెంకటయ్య హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 30 వరకు ఆర్జీ2 ఏరియాకు చెందిన హెడ్ ఓవర్ మెన్స్, ఓవర్ మెన్స్, మైనింగ్ సర్దార్స్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఫోర్ మెన్స్ కు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, గనులలో ప్రమాదాలు జరగకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించే విధంగా ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర ఎంతో ఉంటుందని, మారుతున్న కాలంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ పునఃచరణ తరగతుల ద్వారా పనిలో నైపుణ్యత పెంపొందించుకునే విధంగా ఉపయోగ పడుతుందని అన్నారు. జీఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్. మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల గనులలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు ఎస్ఓపి, ఎస్ఎంపిలను తప్పని సరిగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఎం.రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఎంవిటిసి ట్రెనింగ్ మేనేజర్ సుభాష్, అసిస్టెంట్ ట్రెనింగ్ మేనేజర్ విశ్వనాథ రెడ్డి, శిక్షణకు వచ్చిన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్గాం మండలంలో సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు ఈ నెల 23 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం, పాస్ ఫోటో, ఆధార్ కాపీ, పట్టా పాస్ పుస్తకం కాపీ, ట్రాక్టర్‌తో నడిచే పరికరాలకు ట్రాక్టర్ ఆర్‌సి,ఎస్సీ, ఎస్టీ రైతులు కుల ధ్రువీకరణ పత్రంతో రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్, మాన్యువల్ స్ప్రేయర్ 92, పవర్ స్ప్రేయర్ పరికరాలు 17, రోటో వేటర్లు 6, విత్తనం, ఎరువు వేసే పరికరం 1, ట్రాక్టర్‌తో నడిచే పరికరాలు 5, పవర్ వీడర్ 1, బ్రష్ కటర్ 1, పవర్ టిల్లర్ 1, స్ట్రా బేలర్ 1 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సన్న, చిన్నకారు రైతులు, మహిళాకు రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.


మంథని వార్త



## బహుజనులకు పోరాటస్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:



బహుజన వర్గాలకు పోరాట స్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంథనిలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 375ఏండ్ల క్రితమే సర్దార్ సర్వాయిపాపన్న గొప్ప సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు ఖిలాషాపూర్ కేంద్రంగా పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ ఖిలా ఎక్కి రాజుల పరిపాలనను అంతమొందించి ఏడు నెలలు రాజ్యం ఏలాడని ఆయన వివరించారు. సర్వాయి పాపన్న ఆశయాలను వందకు వంద శాతం ముందుకు తీసుకెళ్లామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యాంత్రల పంపిణీ

### జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీ కు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద స్ప్రేయర్స్ (హ్యాండ్, బ్యాటరీ పవర్) , రోటోవేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి 50 శాతం రైతుపై పంపిణీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లబ్ధి కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆపరేటర్లు పేర్కొన్నారు.

## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సేవా సమితి ఆర్జీ1 ఆధ్వర్యంలో హైదరాబాద్ మాత రిసెర్చ్ ఇన్స్టిట్యూట్, స్వచ్చంద సంస్థ వారిచే ఆయుర్వేద స్పెషలిస్టు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆర్‌సిఓఏ క్లబ్‌లో నేడు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఈ ఆయుర్వేద వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని వివిధ దీర్ఘకాలిక వ్యాధులు వివిధ ఆనారోగ్య సమస్యలకు, చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈ వైద్య శిబిరం ఉచితంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మందులకు మాత్రం నామ మాత్రపు వెల ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత, పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9849574706ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# ధర్మపురి వార్త

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి పట్టణంలో డ్రైనేజ్, రోడ్లు నిర్మాణ పనులు త్వరితగతిగా పూర్తి చేయాలని స్థానిక బిజెపి నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 3,11,12,13 వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో ఆయా వార్డులోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వర్షపు నీరు డ్రైనేజ్ లలో ,రోడ్లపై నిలుస్తున్నాయని దాంతో విద్యార్థులతో పాటు రోడ్లపై వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. నీరు నిలవడంతో దోమల తీవ్రత పెరిగిందని , నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. అలాగే కొన్ని డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తుందని, నిర్మాణ పనుల్లో పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, బెజ్జారపు లవన్, నలుమాసు వైకుంఠం, పల్లేర్ల సురేందర్, తిరుమందాస్ సత్యనారాయణ,, అప్పం మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం, దమ్మన్నపేట గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఒక గొప్ప యోధుడని, మొగల్ సామ్రాజ్యానికి ఎదురు తిరిగిన వీరుడని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు.ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమం కోసం కృషి చేయాలని, గీతా కార్మికులకు సేఫ్టీ మొకులు, మోపెడ్ వాహనాలను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్లతో నరకం చూస్తున్న వాహనదారులు అదుపు తప్పితే అంతే

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో గత కొద్ది కాలంగా రోడ్లు నిర్మాణం చేయక రోజురోజుకు చెడిపోతున్న రోడ్డు బుగ్గారం మండల కేంద్రం ఊరిలోకి వచే మెయిన్ రహదారి కాబట్టి తప్పకుండా రావాల్సింది ఉంటుంది కాబట్టి తప్పక నడుస్తున్న వాహనాలు వానకాలం కావడంతో ఇంకా గుంతలు ఎక్కువ కావడం జరుగుతుంది బుగ్గారం రావాలంటే భయపడున్న వాహనదారులు ఎన్నో ప్రభుత్వాలు మారిన గత 25 ఏళ్లు దాటిన అదే రోడ్డు అలాగే నడుస్తున్న వాహనదారులు మండల కేంద్రమై ఇన్నేళ్లయిన ఇంకా రోడ్డు పనులపై జాప్యం ఎందుకుకాని ప్రజలు ప్రశ్నిస్తున్న పట్టించుకోని నాయకులుమ మెయిన్ రోడ్డు పనులు తొందరగా చేపడితే బావుండని మండల గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం తో పాటు రాఘవపట్నం చిత్రపటానికి,చిల్వకోడుర్ లో విగ్రహానికి గౌడ కులస్తులు పాపన్న గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు అని కొనియాడారు.సామాజిక, రాజకీయ సమానత్వం కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమాలల్లో గొల్లపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గుండ గంగాధర్ గౌడ్,రాఘవపట్నం గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బుర్ర శంకరయ్య, మాజీ సర్పంచ్లు బుర్ర తిరుపతి గౌడ్, కాసారపు అరవింద్, మాజీ ఎంపీటీసీలు,బుర్ర రాజేందర్,మధుకర్ రెడ్డి, చిలువకోడూర్ మాజి ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్,సంఘం అధ్యక్షులు తాండ్ర చెన్నయ్య,ఉపాధ్యక్షులు ఎగోలపు సత్తయ్య, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి సాధించిన గొల్లపల్లి వాసి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది హరీష్ జేఎన్టీయూ హైదరాబాద్ లో నానో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం లో పిహెచ్డి డాక్టరేట్ సాధించగా మిత్రులు సోమవారం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ట్రాన్సిషనల్ మెటల్ పైరోఫాస్పేట్ బేస్డ్ ఎలక్ట్రోడ్ మెటీరియల్ ఫర్ సూపర్ కెపాసిటర్ అప్లికేషన్స్ అనే అంశంపై డాక్టర్ .కె వెంకటేశ్వరరావు ప్రొఫెసర్ అండ్ రిజిస్ట్రార్ మార్గదర్శకత్వంలో పరిశోధన నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన హరీష్ పట్టుదల కృషితో విజయాన్ని చేరుకున్నారన్నారు. యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, గుల్లకోట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా గౌడ సంఘం, ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు, బహుజన వీరున్ని తన త్యాగాల్ని స్మరించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పీడిత జనుల కోసం బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు అని నిరంకుశ పాలనకు ఎదురొడ్డి అనగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన, సామాజిక రాజకీయ సమానత్వం కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని వారి త్యాగాల్ని కొనియాడారు,ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి సత్యం ఉపాధ్యక్షులు బిసగోని అంజి కార్యవర్గ సభ్యులు పొన్నం నరేష్ బట్టు రామస్వామి గర్వంద ఎల్లయ్య, బుర్ర శ్రీను, గొల్లపల్లి లచ్చయ్య, అమరగొండ సత్యనారాయణ (గౌరయ్య) సంఘసంస్కర్త,బుర్ర సాయి ,పొన్నం మల్లయ్య, పొన్నం దేవయ్య, పొన్నం మల్లేశం, బట్టు రవి, మూల ప్రశాంత్, శ్రీకాంత్ ,బాయిగారి సాయి, అమరగొండ అఖిల్, బాయిగారి అర్జున్, గర్వంద దేవయ్య, గౌడ సంఘం, యువత, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలు

### -వీధుల్లో కమ్ముకున్న చీకట్లు

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధిపాలు వెలగక పలు కాలనీలు చీకట్లు అలుముకున్నాయి, మండలంలోని రాజారాంపల్లి గ్రామం లోని పలు వీధుల్లో రాజారాం పల్లి నుండి పాత గూడూరు వెళ్లేదారిలో అలాగే గుల్లకోట ఎస్సీ కాలనీలో, బీసీ కాలనీలో, ఉండేడ, మారేడు పల్లి, ముం జంపల్లి ఇలా మండల వ్యా ప్తంగా పలు గ్రామాల్లో కొన్ని రోజులుగా కాలనీలో, పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలగడం లేదు. దాంతో రాత్రి పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు.వాన కాలం కావడంతో సాయంత్రం వేళన పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో వీధి లైట్లు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చందుర్తి ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు

చందుర్తి ఆగస్టు 18 ప్రభాత వార్త:

చందుర్తి ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు భక్తి భావంతో పాల్గొని, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు, విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని అలరించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, శ్రీకృష్ణుని జీవన స్ఫూర్తిని స్మరించుకోవాలని, ఆయన బోధనలను ఆచరణలో పెట్టాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి ఉత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు,. విద్యార్థులు ఇలాంటి వేడుకల ద్వారా నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, రవి, నరేష్, మమత, స్వప్న, జ్యోతి పాల్గొన్నారు, అనంతరం ఇటీవల స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న మండల విద్యాధికారి వినయ్ కుమార్ ను ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానించారు.



# యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:






వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు తో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షి ంచాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న పల్వంచ కూడెల్లి వాగులు

**-మరో 12 గంటల్లో పొంగిపొర్లనున్న ఎగువ మానేరు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:






రెండు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుతుంది. భారీగా వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. 31 పిట్ల ఎత్తున ఎగువ మానేరు జలాశయంలో వరద నీరు సోమవారం సాయంత్రం వరకు 29 ఫిట్లకు చేరుకుంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పల్వంచ వాగు, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం కూడెల్లి వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో దాని ద్వారా వస్తున్న వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. ప్రాజెక్టుకు ప్రాణాధారమైన పల్వంచ, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం కూడెల్లి వాగుల ద్వారా వచ్చిన వరద నీటితో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతుంది. వరద ఉధృతి ఇలాగే కొనసాగితే సోమవారం ఉదయం లోపు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా మండలంలోని పలు చెరువులు కుంటలకు వరద నీరు వచ్చి చేరుతుంది.

# ప్రయాణం.. ప్రమాదకరం

**-ప్రమాదకరంగా మూల మలుపు**

మానకొండూర్, ప్రభాతవార్త:

ప్రమాదకరమైన మూలమలుపు వద్ద సూచిక బోర్లు, స్పీడ్ బ్రేకర్లు



లేకపోవడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వాహనాదారులు ఆరోపిస్తున్నారు. మానకొండూరు మండలం అన్నారం రాఘవపూర్ గ్రామాల సరిహద్దులో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఎదుట ఉన్న మానకొండూర్ జమ్మికుంట ప్రధాన రహదారి మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. మూలమలుపు వద్ద ఎదుటగా వచ్చే వాహనాలు ఏర్పడక తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల ఇదే మూలమలుపు వద్ద బైక్ పై వెళ్తున్న వ్యక్తి కీ ఎదుట వస్తున్న వాహనం కనిపించక ఆటో బైక్ ను ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందాడు. మూలమలుపు వద్ద రహదారి పై గుంతలు పడడంతో గుంతలను వాహనా దారులు తప్పించబోయే ప్రయత్నంలో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యని తెలి పారు . మూలమలుపు వద్ద పెను ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు సూచిక బోర్డు ఏర్పాటు చేసి, రోడ్డుపై వద్ద గుంతలను పూడ్చివేయాలని పలు వాహనాదారులు కోరుతున్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... .ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించలన్నారు. అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రమాదాలకు , అనారోగ్యానికి గురి కాకుండా పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య సిబ్బందికి ఆమె రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది భద్రత కోసం అందజేసిన వ్యక్తిగత రక్షణ కిట్ ఉపయోగించడంతోపాటు వర్షంలో రెయిన్ కోట్లను కూడా తప్పనిసరిగా ధరించాలని అన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా గతంలో కంటే మన్నికైన రెయిన్ కోట్లను తెప్పించి పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. నగరంలో వర్షాలు విపరీతంగా కురుస్తున్న దృష్ట్యా అంటువ్యాదులు ప్రబలకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్య నిర్వహణ మరింత పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిఇ శాంతి స్వరూప్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్, జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్న

### నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్


### అదనపు కలెక్టర్ బి. ఎస్. లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని అదనపు కలెక్టర్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి ఎస్ లత మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని సర్వాయి పాపన్న కూలదోసి గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసి బహుజనులకు రాజ్యాధికారం కావాలని రాజకీయ చైతన్యాన్ని పరిచయం చేశాడన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శానిటైజేషన్ పనులు సక్రమంగా నిర్వహించట్లేదని కార్యదర్శి పై ప్రజావాణిలో ఫిర్యాదు

**బీర్ పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో గ్రామపంచా యతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నరేష్ గ్రామంలో శానిటైజేషన్ పనులు , విధులను సక్రమంగా నిర్వహించట్లేదని గ్రామానికి చెందిన బైరవేణి సత్య నారాయణ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఫిర్యాదులో కార్యదర్శి విధులను సక్రమంగా నిర్వహిం చట్లేదని, పరిశుద్ధ పనులు సక్రమంగా నిర్వహించట్లేదని విధులు సరిగ్గా నిర్వహించడం లేదని, బావులలో బ్లీచింగ్ పౌడర్ వేయించట్లేదని, దోమల బెడద ఎక్కువైందని ఫాగింగ్ చేయించట్లేదని సమస్యలు తెలిపినప్పుడు సరిగ్గా స్పందించడం లేదని నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నరు. పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహిస్తున్నము, వర్షాభావ ప్రభావం వలన జాప్యం, గ్రామ కార్యదర్శి నరేష్, ఎంపీడీవో భీమేష్ ని వివరణ కోరగా పారిశుద్ధ పనులు ప్రతిరోజు నిర్వహిస్తున్నమని, నిత్య వర్షాల వలన ఫాగింగ్ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పారిశుద్య కార్మికులతో నిత్య పరిశుభ్రత చెపిస్తూన్నామని, పారిశుద్ధ కార్మికులు మంచినీళ్ల బావులలో బ్లీచింగ్ చల్లుతున్నారని పనిభారం వలన కొన్నిచోట్లలో ఆలస్యం అవుతుందని, సమస్యలు వస్తున్నా విషయం వాస్తవమే అనీ సాధ్యమైనంతగా గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహణ సక్రమంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నామని, ఎంపీడీవో భీమేష్, గ్రామ కార్యదర్శి నరేష్ లు తెలిపారు.

## డబల్ బెడ్ రూమ్ ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి

### -సీపీఎం నేత కొండబోయిన నాగేశ్వరరావు

**కారేపల్లి : ఆగస్టు 18 ప్రభాతవార్త:**

సింగరేణి మండలం పేరేపల్లి డబల్ బెడ్ రూమ్ వాసులను వరద ముంపు నుంచి కాపాడటానికి ప్రభుత్వ శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం పేరేపల్లి లో వరద ముంపుకు గురైన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలంలో వరదొచ్చినప్పుడల్లా కాలనీ వాసులకు తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### బహుజనుల ఆశాజ్యోతి

## సర్దార్ సర్వాయి పాపన్న

**ప్రభాతవార్త కొనరావుపేట:**



బహుజనుల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న అని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ క చ్చకాయల ఎల్లయ్య అన్నారు కోనరావుపేట మండలం సుద్దాల మల్కపేట తో పలు గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన సుద్దాల లో పాల్గొని మాట్లాడారు. పాపన్న కులవృత్తులను ఏకం చేసి తమ హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని ఆయన కొనియాడారు బహుజనుల కోసం చేసిన సేవ మరువలేనిదని అన్నారు ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పల్లి అంజయ్య బుర్ర రమేష్ బుచ్చి రాములు రఘు రవి శ్రీనివాస్ మల్కపేట, సంఘం అధ్యక్షులు పాకాల అంజయ్యగౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మరియు సదుపాల్లి కాశీనాథ్ గౌడ్ , జవ్వాజి ఎల్లా గౌడ్, ఎదురుగట్ల పరశురాములు గౌడ్, పాకాల అంజయ్య గౌడ్, వెంగళ దేవయ్య జవాజి చంద్రయ్య గౌడ్, పాకాల వినయ్ గౌడ్, సాదు పల్లి అరవింద్ గౌడ్ బొల్లా మరియు గ్రామస్తులు బొల్లారం తిరుపతి తాడు మల్లయ్య తూటి నాగయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కన్వెన్షన్ సదస్సులో రాజ్యాంగ గ్రంధాన్ని అందుకున్న జర్నలిస్ట్ బాబురావు

**కొణిజర్ల ఆగస్టు 18 ప్రభాత వార్త:**

హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన నేషనల్ కన్వెన్షన్ రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో సీనియర్ జర్నలిస్ట్, జాతీయ అవార్డుల గ్రహీత ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబురావుకు నేషనల్ ప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రతినిధుల చేతుల మీదగా భారత రాజ్యాంగ గ్రంధాన్ని సోమవారం అందుకున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగులు ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ప్రముఖ జర్నలిస్టు బాబురావు టీం లీడర్ గా వ్యవహరించి సదస్సు జయప్రదంలో కృషి చేయడంతో అభినందించినటువంటి జాతీయ నేతలు ఏఐసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడు రచించిన భారత రాజ్యాంగ గ్రంధాన్ని అతిరథ మహారధుల సమక్షంలో అందుకున్నారు.

## ముంపు గ్రామాల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాను

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### అనుపురం గ్రామంలో పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



వేములవాడ రూరల్ ప్రభాతవార్త: గ్రామాల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ అన్నారు.. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న త్యాగాలను గుర్తు చేస్తూ వారి ఆశన సాధకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ముంపు గ్రామాల సమస్య త్వరలోనే పరిష్కరించి ముంపు గ్రామాల నిర్వాసితులకు సరైన న్యాయం చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య , వేములవాడ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఎర్రం మహేష్, అంజయ్య, మధు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం

**చందుర్తి , ప్రభాతవార్త:**

శ్రావణ చివరి సోమవారం పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో హనుమాన్ ఆలయం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ప్రతి సంవత్సరం ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు, ఇందులో భాగంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ నాయకులు పులి సత్యం, బా శెట్టి భాస్కర్, మర్రి కృష్ణ, మల్లేశం తోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

**చందుర్తి ఆగస్టు 18 ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా చందుర్తి మండల కేంద్రానికి చెందిన సిరికొండ శ్రీనివాస్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు, ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు గోపి వేములవాడ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి చెన్నమనేని వికాసరావు కు కృతజ్ఞతలు తెలిపారు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు దిశగా పనిచేస్తానని పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు.

## అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్‌తో ఉపాధి అవకాశాలు

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐ టి ఐ అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ ఏటీసీ లో ఫస్ట్ ఫేస్, సెకండ్ ఫేస్ లో భర్తీ కాకుండా మిగిలిన సీట్లను విద్యార్థులు నేరుగా కలిసి ఖాళీ సీట్లను పొందే అవకాశం ఉందని అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ పోస్టర్ ను క్యాంప్ కార్యాలయం లో సోమవారం ఆవిష్కరణ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్ ,ఐటిఐ కాలేజ్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారం

**కామేపల్లి, ఆగష్టు 18 ప్రభాతవార్త:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్థానిక కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారా నికై ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు. అనంతరం తాసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో జీ. రవీందర్ మండల స్థాయి అధికారులు, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తు న్నందున ప్రజలకు అందుబాటులో ఉం డాలని ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. పల్లెల్లో పారిశుద్ధ పనులను చేపట్టాలని అన్నారు.

## బేతిగల్ గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ప్రబలిన పచ్చ కామెర్ల నేపద్యంలో వైద్య శిబిరం కొనసాగుతున్నందున సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకట రమణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ ఈ వర్ష కాలములో నీరు కలుషితం కాకుండా వేడి వేడి ఆహారం తీసుకోవడం, నీటిని వేడి చేసుకొని చల్లార్చి వడబోసుకొని త్రాగడం వల్ల ఎలాంటి జబ్బులు రాకుండా ఉంటాయన్నారు. జాండిస్ కి నూనె పదార్థాలు కాకుండా తొందరగా జీర్ణమయ్యే పదార్థాలను తీసుకోవాలని, వైద్యులు ఇచ్చిన మందులను వారం రోజులు వాడాలని సూచించారు.

-- పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి...

ఈ వర్ష కాలంలో మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మురికి కాలువలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట వైద్యులు శ్రావణ్ కుమార్, వరుణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు మండల సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమ్మయ్య తో పాటు నాయకులు మాట్లాడుతూ ఆనాడు పెత్తందార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప వ్యక్తి అని, గౌడ కులస్తులంతా పాపన్న స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పల్లె రాజమల్లు గౌడ్, మాజీ ఎంపిటిసి రాజారాం, బొంగోని రాజయ్య, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పైడిమల్ల శ్రీనివాస్, బుర్ర రాములు, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మ్యాడగోని శ్రీనివాస్, పోతిరెడ్డిపల్లి గీత కార్మిక సంఘం అధ్యక్షుడు చేపూరి మొగిలి, డైరెక్టర్లు తిప్పని మొగిలి, రాపర్తి సతీష్, తాళ్ళపల్లి రాజు, ఓల్లాల శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.....!!

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 18** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణం లోని మెయిన్ సెంటర్ నందు చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించిన గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు,నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు, ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్ వార్డ్ కౌన్సిలర్, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్ అధ్యక్షులు, పాస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, వార్డు కౌన్సిలర్లు నాయకులు, గౌడ సంఘ సభ్యులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్య మిత్ర.. రజతోత్సవాలు పోస్టర్ విడుదల..

### 25నెలల్లో 25వేల మందికి సేవా కార్యక్రమాలు.. గుణసాగర్

**జమ్మికుంట హుజురాబాద్, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమసమాజ స్థాపనకై కొంత మందితో 25ఏళ్ల క్రితం డాక్టర్ పరికిపండ్ల అశోక్ చేతుల మీదుగా స్థాపించబడిన ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ 25వసంతాలు పూర్తి చేసుకున్న ఈ తరుణంలో 25నెలల పాటు కొనసాగించే 25 ప్రాంతాలలో, 25రకాల సేవలు అందించడానికి సోమవారం జమ్మికుంటలో ఆరోగ్య మిత్ర వ్యవస్థాపకులు పరికిపండ్ల అశోక్, సామాజిక కార్యకర్త గాదె గుణసాగర్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ 2000 సంవత్సరం నుండి తెలంగాణకు చెందిన ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆరు రాష్ట్రాలలో పేద, మధ్యతరగతి ప్రజానికం ఉన్న ప్రాంతాలలో విద్య, వైద్యం, ఆరోగ్యం యువత, పర్యావరణం ఆత్మహత్యల నివారణ, స్వయం ప్రతిపత్తి, స్వావలంబన అనేక అంశాలపై నిరంతర కార్యక్రమాలు అన్ని వర్గాల సహాకారంతో నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ యేడు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ (2000-2025) పురస్కరించుకుని ఆరు రాష్ట్రాలలోని 25వేల మంది ప్రజలకు ఉపయోగపడేలా 25 ఎంపిక చేసిన ప్రాంతాలలో 25అంశాలపై, 25 స్వచ్ఛంద సంస్థలతో కలిసి, 25నెలల పాటు నిరంతర సేవా కార్యక్రమాలు




నిర్వహించడం కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అశోక్ వివరించారు. 25మందికి జాతీయ అవార్డులను అందజేయడం గొప్ప కార్యక్రమన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడు అన్ని వర్గాల ప్రజల తోడ్పాటు ఉంటుందని, గాదె గుణసాగర్ వివరించారు. తెలంగాణలోని వరంగల్‌కు చెందిన ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, గుణసాగర్ మాట్లాడుతూ 2020 కరోనా కష్టకాలంలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ తెలంగాణలోని 33జిల్లాలలో 189 రోజుల పాటు 28600 కిలోమీటర్లు బైక్‌యాత్ర నిర్వహించి 2680 చోట్ల ఉచిత వైద్య శిబిరాల ద్వారా సుమారు 8లక్షల మందికి ఉచితంగా హోమియోపతి, కరోనా వ్యాధి నిరోదక మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా భారత రంగ రైల్వే సంస్థలో ఎక్స్‌ప్రెస్ రైళ్లలో సాధారణ బోగీల సంఖ్య పెంపుపై దేశ వ్యాప్తంగా భారత ప్రధాన మంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమాన్ని చేపట్టి గుజరాత్‌తో పాటు ఎనిమిది రాష్ట్రాలలో ప్రత్యేకం గా ఆరోగ్యమిత్ర బృందాలు తిరిగి ప్రజలను చైతన్య వంతులను చేస్తూ, ఉత్తరాలు రాయించామని ఈరోజు వరకు ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలు బండిలో నాలుగు సాధారణ బోగీలు సాధించిన తృప్తి ఆరోగ్యమిత్ర సంస్థకు దక్కిం దన్నారు. అంతేకాకుండా ఆత్మహత్యలపై గత 20సంవత్సరాలుగా రెండు దక్షణాది రాష్ట్రాలలో నిరంతరం చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇప్పటి వరకు 28మందిని ఆత్మహత్యలు చేసుకోకుండా, ఆ చివరి క్షణాల నుండి కాపాడగలిగామని అశోక్, సాగర్‌లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఆధేశాల మేరకు ఈరోజు తెలంగాణ లోని ప్రతి జిల్లాలో పోలీసులకు ఆత్మహత్యలకు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని వారు వెల్లడించారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ రజతోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరు సహకరించి, ప్రోత్సాహించాలని డాక్టర్ అశోక్, సాగర్‌లు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, జీడి రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యను బోధించే సమయంలో టి ఎల్ ఎం ముఖ్యపాత్ర వహిస్తుంది

చిట్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించే సమయంలో బోధన అభ్యాస సామాగ్రి టి ఎల్ ఎం ముఖ్యపాత్ర వహిస్తుందని మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ అన్నారు. సోమవారం మండల స్థాయి టి ఎల్ ఎం మేలను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సందర్భంగా ప్రాథమిక ప్రాధాన్యోన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తాము తయారుచేసిన టి ఎల్ ఎం లను ప్రదర్శించారు. మండల స్థాయిలో 10 ఉత్తమ టి ఎల్ ఎన్ తయారుచేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపి చేశారు. వెలిమినేడు ఎంపీపీ ఎస్ నుండి యన్.విజయలక్ష్మి ౹, యం.చంద్రకళ, చిట్యాల ఎంపీపీ ఎస్ నుండి వై.సరిత, యస్.సతీష్ కుమార్, వనిపాకల ఎంపీపీ ఎస్ నుండి టి.భాగ్యలక్ష్మి ౹, చిన్నకాపర్తి నుండి యం. ధనలక్ష్మి ౹, ఎంపీపీ ఎస్సీ కాలనీ చిన్నకాపర్తి నుండి రెహానా కౌసర్, పిట్టంపల్లి ఎంపియుపిఎస్ నుండి సిహెచ్. దయాకర్, ఎంపీపీ ఎస్ ఉర్దూ మీడియం నుండి జాబీన్ సుల్తాన, భవిత సెంటర్ చిట్యాల నుండి ఏ.గీత లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనయ చారి, లూఖేందర్ రెడ్డి, కైసర్ సబీహా, రాంభూపాల్, అంబటి సత్తయ్య, బాదాం బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు సి.ఆర్.పి లు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాను సర్వాయి పాపన్న జిల్లాగా మార్చాలి



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 18** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం సురేష్ గౌడ్ మాట్లాడుతూ బహుజనవాదం అనేది నేడు పుట్టింది కాదు 12 మందితో మొదలై 12 వేల మంది మందితో సైన్యాన్ని నిర్మించుకున్న గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, అన్ని కులాలను కలుపుకొని విదేశీ ముస్లింల పరిపాలన వ్యతిరేకించి బహుజన రాజ్యం తేవడానికి 350 సంవత్సరాల క్రితమే కృషి చేసిన గొప్ప యోధుడు పాపన్న. పేదరికంలో తాళ్ళు ఎక్కే వృత్తిలో పుట్టినప్పటికీ గోల్కొండ రాజ్యాన్ని ఏలే స్థితికి వచ్చిన పాపన్న గౌడ్ సంకల్పం చాలా గొప్పది, ట్యాంక్ బండి మీద పాపన్న విగ్రహం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ట చేయించడం హర్షనీయం,జిల్లా కేంద్రాలలో కూడా పాపన్న వారోత్సవాలు నిర్వహించడానికి బహుజనులు గౌడ సంఘం నాయకులు , అందరూ కృషి చేయాలిఅన్నారు,

## మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం మేళా కార్యక్రమం



**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 18** నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం మేళా కార్యక్రమంలో పాల్గొన్న.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభాస్యన సామగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుందనీ అన్నారు, ఉపాధ్యాయులు మేళాను నిర్వహించడం గొప్ప విషయమన్నారు,అనంతరం ఉపాధ్యాయుల ప్రదర్శనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మున్సిపాలిటీ చైర్పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి మేకల నాగయ్య, ఉపాధ్యాయుల సిబ్బంది, కేతేపల్లి ఎంఈఓ ఏ,రాజేంద్ర ప్రసాద్, నకిరేకల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్, రాజశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామల శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న,వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.